ప్రజాశక్తి

సోమవారం 29 సెప్టెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కృష్ణా తీరంలో ముంపు బెడద

పైర్లకు పొంచి ఉన్న ముప్పు - ప్రకాశం బ్యారేజికి 6.57 లక్షల వరద ప్రవాహం రాక

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కృష్ణా తీర ప్రాంతానికి ముంపు బెడద పొంచి ఉంది. ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం వస్తోంది. ఏక కాలంలో నాగార్జున సాగర్, పులిచింతల, ప్రకాశం బ్యారేజి గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఆదివారం రాత్రి 9 గంటలకు అందిన సమాచారం ప్రకారం ఎగువ నుంచి ప్రకాశం బ్యారేజికి 6.57 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తోంది. వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజి వద్ద రెండో నంబరు ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. గుంటూరు జిల్లాలోని తాడేపల్లి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని నదీ పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాలకు వరద నీరు చేరింది. పులిచింతల నుంచి 6.37 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. పులిచింతల దిగువన వచ్చే వరద ప్రవాహంతో కలిపి ప్రకాశం బ్యారేజికి మొత్తం 6.57 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుంది. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 5.88 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా అదే స్థాయిలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

లంకగ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

దుగ్గిరాల మండలం పెదకొండూరు వద్ద పాలాల్లోకి చేరుతున్న వరదనీరు

పులిచింతలకు ఎగువ నుంచి ఆరు లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండగా 6.13 లక్షల క్యూసెక్కులనీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దిగువకు 6.37 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో పులిచింతల దిగువన ఉన్న ప్రాంతాల్లో వరద తాకిడి పెరిగింది. తుళ్లూరు మండలంలో వరద తాకిడికి గురయ్యే గ్రామాలను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదివారం సందర్శించారు. ముంపునకు గురి అయ్యే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. అమరావతి, అచ్చంపేట నుంచి బాపట్ల జిల్లా రేపల్లే వరకు లంక గ్రామాలు ముంపునకు గురవుతున్నాయి. పులిచింతల ఎగువ దాచేపల్లి, మాచవరం మండలాల్లోని కృష్ణా తీర గ్రామాల్లో వరద తాకిడి పెరిగింది. కృష్ణా పరివాహక ప్రాంతంలో వరద నీరు చేరుతుండటంతో పొలాలు, ఇళ్లముంపునకు గురయ్యే ప్రమాదం నెలకొంది. గుంటూరు జిల్లాలోని తాడేపల్లి, కొల్లిపర, దుగ్గిరాల మండలాల్లోని నదీ పరివాహక ప్రాంతంలోని పలు గ్రామాలకు వరద నీరు చేరింది. పులిచింతల నుంచి 6 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల

2లో

తాళ్లాయిపాలెం లంకలకు కృష్ణానదిలో పడవలో ప్రయాణిస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

పునరావాస కేంద్రాలకు వెళ్ళండి

లంక గ్రామాల్లో గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పర్యటన

ప్రజాశక్తి - తుళ్లూరు

కృష్ణానదికి ఎగువ నుంచి నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరుతుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. కృష్ణా తీరంలోని లంక గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదివారం తాళ్లాయపాలెం, ఉద్ధండ రాయుని పాలెం లంకకు పడవలో బాధితుల వద్దకు వెళ్లారు. తాళ్లాయపాలెంలో పునరావాస కేంద్రంలో వసతులను పరిశీలించారు. కృష్ణానదికి ఎగువ నుంచి 6 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని, మరింత పెరిగే అవకాశం ఉన్నందున లంకవాసులు పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని, ప్రాణాల మీదకు తెచ్చుకో వద్దన్నారు. ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయవద్దన్నారు. అధికా రులకు సహకరించా లన్నారు.

2లో

సాగర్ జలాశయానికి పెరిగిన వరద

ప్రజాశక్తి-విపి సౌత్

నాగార్జున సాగర్ జలాశయానికి వరద ప్రవాహం భారీగా పెరిగింది. ఆదివారం 5.88 లక్షల క్యూసెక్కులు నీరు రాగా వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ 26క్రస్ట్ గేట్లలలో 24 గేట్లను 15అడుగులు,2 గేట్లను 20 అడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 585.80 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 299.7430 టీఎంసీల నీరు నిల్వ ఉంది.జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 33,130 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 8529 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా నీటి విడుదల లేదు,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1200 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా నీటివిడుదల కొనసాగడం లేదు. రిజర్వాయర్ నుండి వచ్చిన నీటిని వచ్చినట్లు మొత్తం 5,88,743 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

ప్రకాశం బ్యారేజి పై రాకపోకలు నిలిపివేత

ప్రజాశక్తి- తాడేపల్లి : దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ప్రకాశం బ్యారేజి పై వాహన రాకపోకలను నిషేధించినట్లు అధికారులు తెలిపారు. ఈ నిషేధం ఆదివారం రాత్రి నుండి మంగళవారం తెల్లవారు జాము వరకు పూర్తిగా అమల్లో ఉంటుందని ఆదివారం తెలిపారు.

గుంటూరులో జాషువా విగ్రహానికి పూలమాల వేస్తున్న నాయకులు

తాడేపల్లి ముగ్గురోడ్డులో నిర్వహించిన జాషువా సభలో మాట్లాడుతున్న ఆంధ్ర మాల్యాద్రి

జాషువా సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి-గుంటూరు

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా సాహిత్యాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకవెళ్ళడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు అన్నారు. ఆదివారం నగరపాలెం వద్ద జాషువా జయం తిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామా రావు మాట్లాడుతూ జాషువా తన జీవితాంతం దేశ సమైక్యత, సమగ్రతల కోసం కృషి చేశారని, కుల, మత, ప్రాంతీయతత్వాలకు, మూఢనమ్మకాలు, మహిళలపై అత్యాచారాలు, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా తన సాహిత్యాన్ని వెలువరించారన్నారు. దేశానికి స్వాతంతర్ర వచ్చి 79 ఏళ్లు అవుతున్నా నేటికీ సమాజంలో కులవివక్ష, అంటరానితనం, మహిళలపై అత్యాచా రాలు కొనసాగుతూనే వున్నాయన్నారు. వీటికి వ్యతిరేకంగా ప్రజలంతా ఉద్యమించాలన్నారు. జాషువా ఉమ్మడి గుంటూరు జిల్లాలో జన్మించడం గర్వకారణమని, గుంటూరులో జాషువా స్రతిచిహ్నాన్ని ప్రభుత్వ బాధ్యత తీసుకుని నిర్మించాలని కోరారు. విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల నిర్వహణ కమిటీ కన్వీనర్ ఎన్.భావన్నారాయణ మాట్లాడుతూ పాఠ్య పుస్తకాలలో జాషువా సాహిత్యాన్ని పాఠ్యాం శాలుగా చేర్చి విద్యార్థులను చైతన్యం చేయా లని కోరారు. దేశంలో నేటి పరిస్థితిల్లో భారత రాజ్యాంగం లోని మౌళిక అంశాలకు, లౌకిక విలువలకు ప్రమాదం ఏర్పడినదని, ఈ స్థితిలో జాషువా సాహిత్యాన్ని ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు ఈమని అప్పారావు, కాకుమాను నాగేశ్వరరావు, కె.శ్రీనివాస్, వై.కృష్ణకాంత్, ఎస్.కె. సమీర్, యశ్వంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి

సమాజంలో ప్రజలందరి సమానత్వం కోసం కవిత్వాన్ని ఆయుధంగా చేసిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని సామాజిక పరివర్తన కేంద్రం ప్రధాన

2లో

బ్రహ్మరథం నాటకంలో ఓ సన్నివేశం

ఆకట్టుకుంటున్న పౌరాణిక పద్య నాటకాలు

-రెండో రోజుకు చేరిన వీణ అవార్డ్స్ నాటకోత్సవాలు

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన కళల కాణాచి, ఆర్ ఎస్ ఆర్ గ్రీన్ వే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వీణ అవార్డ్స్ నాటక, నాటిక ప్రదర్శనలు ఆదివారం రెండో రోజుకు చేరాయి. స్థానిక కొత్తపేట రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న నాటకోత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని మధిరకు చెందిన చందాల కేశవదాసు కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో తొలి ప్రదర్శనగా 'కస్తూరి తిలకం' పద్య నాటకాన్ని ప్రదర్శించారు. శారద ప్రసన్న రచనకు నిభానుపూడి సుబ్బరాజు దర్శకత్వం వహించారు. రెండో ప్రదర్శనగా మిరియాలగూడకు చెందిన మిర్యాలగూడ సాంస్కృతిక సమాఖ్య బందం 'బ్రహ్మరథం' ప్రదర్శించారు. సూలూరి శివ సుబ్రహ్మణ్యం రచనకు తడకమళ్ళ రామచంద్రరావు దర్శకత్వం వహించారు. పౌరాణిక పద్య నాటకాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. పట్టణ పరిసర ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రేక్షకుల కరతాళధ్వనుల మధ్య నటీనటులు నాటకాలను రక్తి కట్టి

2లో

కస్తూరి తిలకం పద్య నాటకంలో దశ్యం

ఆకట్టుకుంటున్న పౌరాణిక పద్య నాటకాలు

(మొదటి పేజీ తరువాయి)

స్తున్నారు. అంతరించిపోతున్న పౌరాణిక పద్య నాటకాలకు జీవం పోస్తున్నారు. కళాకారులు ఒకరికి మించి ఒకరు పోటీపడి పాత్రలలో జీవిస్తున్నారు.

సాంఘిక నాటిక ప్రదర్శనలలో...

నాటక ఉత్సవాలలో భాగంగా సాంఘిక ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. సాంఘిక నాటక విభాగంలో హైదరాబాదుకు చెందిన కళాంజలి వారు వారు 'యాగం' సాంఘిక నాటకాన్ని ప్రదర్శించారు. శ్రీశైల మూర్తి రచనకు కొల్లా రాధాకష్ణ దర్శకత్వం వహించారు. సాంఘిక నాటికల విభాగంలో విజయవాడకు చెందిన హర్ష క్రియేషన్స్ బందం 'భువి కొరకు భ్రమణం' నాటికను ప్రదర్శించారు. ఆ చర్ల ఉమామహేష్ మూల కథకు తాళ భక్ల వెంకటేశ్వరరావు నాటికీ కిరణ్, కత్తి శ్యాంప్రసాద్ దర్శకత్వం బాధ్యతలు నిర్వహించారు. ప్రదర్శనలను కళ్లు కాణాచి సంస్థ అధ్యక్షులు బుర్ర సాయి మాధవ్, చెరుకుపల్లి సింగారావు పర్యవేక్షించారు.

299 రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

చట్ట ప్రకారం తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి 29వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలలో బొందలపాటి నవనీతం, బిసూర్యప్రకాష్, షేక్ ఖాసిం, కొర్రపాటి ఆదినారాయణ, దానయ్య కూర్చున్నారు. దీక్ష లను యూనియన్ నాయకులుకే స్టీవెన్, వైసాంబశివరావు, బాషా, బి సింగ్ లు ప్రారంభించారు. కార్యక్రమంలోవై రమాదేవి, టీ దుర్గాభవాని, నాగేశ్వరావు, వై సుబ్బారావు పాల్గొన్నారు.

కృష్ణా తీరంలో ముంపు బెడద

(మొదటి పేజీ తరువాయి)

అవుతుం డటం వల్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలవనరుల శాఖ అధికారులు ఐదు జిల్లాల అధికారులకు సమాచారం అందించారు. సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. ప్రస్తుతం పులిచింతల నుంచి వచ్చిన నీరు వచ్చినట్టు విడుదల చేస్తుండటంతో ప్రకాశం బ్యారేజి అన్ని గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజికి కూడా 6.57 లక్షల క్యూసెక్కుల నీరు వస్తుండటం వల్ల అధికారులు కృష్టా పరివాహక ప్రాంతాలను అప్రమత్తం చేశారు. పల్నాడు జిల్లాలోని దాచేపల్లి మండలం రామాపురం వద్ద వరద నీరు భారీగా చేరడంతో గ్రామస్తులను అధికారులు అప్రమత్తం చేశారు. ముంపునకు గురైన పొలాలను అధికారులు పరిశీలించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో దాచేపల్లి నుంచి అమరావతి వరకు, తుళ్లూరు నుంచి కొల్లిపర వరకు, బాపట్ల జిల్లాలోని కొల్లూరు నుంచి రేపల్లె మొత్తం 14 మండలాల పరిధిలో దాదాపు 50 లంక గ్రామాలకు ముంపు సమస్య ఏర్పడింది. ఇప్పటికే సాగర్‌కు ఉన్న 26 క్రస్టు గేట్లు ఎత్తి వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్, పులిచింతల జలాశయాలు నిండుకుండను తలపిస్తున్నాయి. పులిచింతల ఎగువ, దిగువన ముంపు సమస్య రానుందని అధికా రులు అంచనా వేస్తున్నారు. ముంపు సమస్య ఉత్పన్నం అయితే ఇటీవలే సాగు చేసిన ప్రత్తి, వరి, శగన, మొక్కజొన్నతో పాటు ఉద్యాన పంటలకు నష్టం జరిగే అవకాశం ఉంది. ప్రధానంగా పులిచింతల ఎగువ, దిగువన కృష్ణా తీర గ్రామాల్లో ఇప్పటికే సాగు చేసిన పత్తిపంట నీటమునిగే అవకాశం ఉంది. డెల్టా ప్రాంతంలో వరి, పసుపు, ఇతర ఉద్యాన పంటలు నీట మునిగితే రైతులకు నష్టం జరుగుతుందని సర్వత్రా ఆందోళన నెలకొంది.

జాషువా సాహిత్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

(మొదటి పేజీ తరువాయి)

కార్యదర్శి, ట్రాన్స్‌కో డిఇ ఉన్నం వినయ్ కుమార్ ఘనంగా నివాళులర్పించారు. గుర్రం జాషువా 130వ జయంతి సభ ఆదివారం రాత్రి ముగ్గురోడ్డులో కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి వై బర్నబాస్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం వినయ్ కుమార్ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, కుల వివక్ష నిర్మూలన అంతానికి జాషువా తన రచనల ద్వారా, కవితల ద్వారా, నాటకాలు ద్వారా కృషి చేశారని చెప్పారు. మానవతా విలువల కోసం పోరాడిన కలం యోధుడు జాషువాని కొనియాడారు. గబ్బిలం రచన ద్వారా సమాజంలో ఉన్న కుల జడ్యాన్ని దునుమాడారని చెప్పారు. బ్రాహ్మణవాదం, సామాజిక పక్షపాతానికి వ్యతిరేకంగా చివరి వరకు నిలబడిన ధన్యజీవిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రచనల నుండి కొన్ని శ్లోకాలు వేదికపై పఠనం చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాష్ట్ర కార్యదర్శి ఆండ్రా మాల్యాద్రి మాట్లాడుతూ దళిత సమాజాన్ని పేదరికం, కుల వివక్ష నుండి విముక్తి చేయడానికి గుర్రం జాషువా తన రచనల ద్వారా విశేషమైన కృషి చేశారని చెప్పారు. అనేక రూపాలుగా వివక్షను ఎదుర్కొన్న ఆయన తాను విశ్వ నరుడునని ప్రకటించుకోవడమే గాక, తాను ఎక్కడైతే అవమానం పొందారు అక్కడే గౌరవం పొందిన ఘటన మరిచిపోలేనిదని అన్నారు. అసమానతలపై గళమెత్తిన కవి చక్రవర్తి జాషువాని చెప్పారు. మనిషి విలువ కులాన్ని బట్టి గాక, సమాజం మార్పు కోసం చేస్తున్న కృషిని బట్టి గౌరవ మర్యాదలు ఇవ్వాలని కోరారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జొన్నకూటి నవీన్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఇళ్లులేని అర్హులైన పేదలందరికీ రెండు సెంట్లు ఇళ్ళ స్థలం ఎప్పుడు ఇస్తారో చెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడకు చెందిన ప్రముఖ న్యాయవాది సంపర శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ తరతరాలుగా వేళ్ళు అనుకుని ఉన్న కుల వివక్షను ప్రజలందరూ వ్యతిరేకించాలని కోరారు. అదే గుర్రం జాషువాకు అర్పించే నిజమైన నివాళిని చెప్పారు. తన రచనల ద్వారా కలం యోధుడిగా, వీరుడిగా చరిత్రలో జాషువా నిలిచారని కొని ఆడారు. వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేసి, అన్నగారు వర్గాలకు బ్రతుకు మార్గం చూపించిన గొప్ప కలం వీరుడని చెప్పారు.ప్రజారోగ్య వేదిక నాయకులు రామావతారం మాట్లాడుతూ ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడకుండా మనకు మనమే అభివద్ధి కావాలని పేదలకు పిలుపునిచ్చారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి గాదే సుబ్బారెడ్డి మాట్లాడుతూ గుర్రం జాషువా జీవితాన్ని, కవిత్వాన్ని వేరు చేసి చూడలేమని చెప్పారు. మూఢనమ్మకాలపై తిరగబడ్డ అగ్నికణమని పేర్కొన్నారు. నేటికీ పేదలు పేదలుగానే ఎందుకుంటున్నారో ఆలోచించవలసిన సమయం ఆసన్నమైందని చెప్పారు. సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు

మాట్లాడుతూ ప్రశ్నించడం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని సూచించారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసి, పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానం స్థానంలో 13 గంటల పని దినాలను తీసుకురావడం దుర్మార్గమన్నారు. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు దాటిన నేటికి చెయ్యి చాచి పరిస్థితిలోనే పేదలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సభలో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కోట బాబురావు పాల్గొన్నారు. ముందుగా వక్తలను కెవిపిఎస్ నాయకులు ను దర్శన విజయబాబు వేదిక పైకి ఆహ్వానించారు.

ప్రజాశక్తి- తాడేపల్లి : సమాజ సంస్కరణకు సాహిత్యాన్ని ఆయుధంగా ఎంచుకుని అసమానతలపై గళమెత్తిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని తాడేపల్లి గుఱ్ఱం జాషువాసేవా సమితి అధ్యక్షులు దర్శనపు శామ్యూల్ అన్నారు.ఆదివారం గుఱ్ఱం జాషువా జయంతి సందర్భంగా స్థానిక జాషువా సేవా సమితి కార్యాలయంలో గుఱ్ఱం జాషువా చిత్రపటానికి పలువురు నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దర్శనపు శామ్యూల్ మాట్లాడుతూ కుల వ్యవస్థకు వ్యతిరేకంగా జాషువా పోరాడారన్నారు. తన సాహిత్యంతో సమాజంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చారన్నారు. జాషువా బాటలో పయనించాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో కార్యదర్శి తుడుమెళ్ళ వెంకటయ్య, డైరెక్టర్ పిరికి బాబు, శ్రీరాములు, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, కోటేశ్వరరావు, రాంబాబు, వెంకట్ రెడ్డి, సోడా బండి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాలకు వెళ్ళండి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్దండరాయు నిపాలెం లంకలో కొంతమంది మాట్లాడుతూ, గత కొన్నేళ్లుగా వరదల తాకిడి ఎక్కువగా ఉందని, సురక్షిత ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌ను కోరారు.

అధికారులు అప్రమత్తం... రాయపూడి పెద్ద లంకలో 150 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి.రాయపూడితో పాటు ఉద్దండ రాయునిపాలెం, తాళ్లాయపాలెం, వెంకటపాలెం లంకల్లోనూ కొన్ని కుటుంబాలున్నాయి.వీరిని పునరావాస కేంద్రాలకు తరలించే పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు.'నాగార్జున సాగర్, పులిచింతల ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయడం జరిగింది.మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని, పడవలలో నదిలోకి వెళ్లడం ప్రమాదమని' హెచ్చరిస్తూ తహశీల్దార్ హరిబాబు నదీ పరీవాహక ప్రాంతంలో బ్యానర్లు ఏర్పాటు చేశారు. మత్స్యకారులు నదిలోకి చేపలు పెట్టేందుకు వెళ్లరాదని పోలీసులు హెచ్చరించారు.

నిలిచిన లాంచీ ప్రయాణం..

కష్ణానదిలో నీటి ప్రవాహం పెరగడంతో లాంచీ ప్రయాణం నిలిచిపోయింది. రాయపూడి లాంచీ రేవు నుంచి ఇబ్రహీంపట్నం లోని ఫెర్రీ వరకు లాంచీ ప్రయాణం చేస్తుంటారు.తుళ్లూరు, రాయపూడి,అబ్బరాజుపాలెం,బోరుపాలెం,పెదపరిమి తదితర గ్రామాల నుంచి లాంచీ లలో ఇబ్రహీంపట్నం కు ప్రయాణం చేస్తుంటారు.లాంచీ రేవువద్ద ఉన్న మెట్లు పైకి నీరు క్రమేపీ చేరుతుండడంతో ప్రయాణాలు నిలిపివేశారు.

జిఎంసి కార్మికులకు, సిబ్బందికి ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తిాగుంటూరు

ప్రజారోగ్య కార్మికుల ఆరోగ్యమే నగర ప్రజల ఆరోగ్యానికి రక్ష అని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అన్నారు. ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సౌజన్యంతో జిఎంసి ప్రజారోగ్య, ఇంజినీరింగ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు షుమారు 3 వేల మందికి సఫాయి మిత్రా సురక్షా షివిర్‌లో భాగంగా లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య స్కూల్ ప్రాంగణంలో వైద్యశిబిరం నిర్వహించారు. గైనిక్, గుండె, ఇసిజి, ఎకో, యూరాలజీ, చర్మవ్యాధులు, నరాల వ్యాధులు, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, డయాబెటీస్ ఆప్తమాలజీ, జనరల్ సర్జరీ, ఈఎన్‌టి, నెఫ్రాలజీ, పల్మనాలజీ, ఆప్తాలజీ, జనరల్ సర్జరీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, కాలేయం సంబందించి ముఖ్యమైన ఫైబ్రోస్కాన్, పిడియాట్రిక్స్‌కు సంబందించి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యశిబిరాన్ని మేయర్ ప్రారంభించి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే ప్రజారోగ్య కార్మికులు నిత్యం డ్రైన్ల వెంబడి, ప్రమాదకర వ్యర్థాలు శుభ్రం చేస్తూ తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని, అటువంటి వారి కోసం జిఎంసి ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తుందన్నారు. ప్రజారోగ్య కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే ప్రజల ఆరోగ్యం కూడా బాగుంటుందన్నారు. కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఐఎంఏ సహకారంతో ప్రజారోగ్య కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు అత్యాధునిక కార్పోరేట్ వైద్య పరీక్షలు, నిపుణులైన వైద్యుల పరిశీలన, అవసరమైన మందులు ఉచితంగా అందించడం, తదుపరి వైద్యసేవలు అవసరం అనుకుంటే చేయించడమే మెగా హెల్త్ క్యాంప్ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, ఐఎంఏ గుంటూరు ప్రెసిడెంట్ డాక్టర్ వై.సుబ్బారాయుడు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ అమరలింగేశ్వరరావు, సెక్రెటరి డాక్టర్ సాయికఅష్ణ, జాయింట్ సెక్రెటరి డాక్టర్ చంద్ర రాధికారాణి, జిఎంసి అధికారులు పాల్గన్నారు.

ఇబ్రహీం పదవికి వన్నె తేవాలి

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా మహమ్మద్ ఇబ్రహీం తన పదవికి వన్నె తేవాలని టిడీపీ నాయకులు ఆకాంక్షించారు. ఆదివారం పాత బస్టాండ్ సెంటర్లోని గుడ్ విల్ ముస్లిం సంక్షేమ కార్యాలయంలో మహమ్మద్ ఇబ్రహీంను కాపు, టీడీపీ నాయకులు కలిసి అభినందించారు. నాయకులు, ఇబ్రహీంను శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ మైనారిటీస్ అభివీద్ధికి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాపు రక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు

ఇబ్రహీంను సన్మానిస్తున్న టిడిపి నాయకులు

చందు భావన్నారాయణ, యువ కాపునాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవాడ దుర్గారావు, టీడీపీ నాయకులు ఎస్.కె.మాలిన్ భాషా, మహమ్మద్ అలీ, గల్ఫ్ సుభాని, మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

పర్యాటక ప్రాంతంలో ఉల్లాసంగా.. ఉత్సాహంగా..

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ప్రపంచ పర్యాటకేంద్రమైన నాగార్జునసాగర్‌లో ఆదివారం పర్యాటకులు భారీగా రావడంతో పర్యాటక కేంద్రాలు కిటకిటలాడాయి. ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్లో 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటి దృశ్యాలను పర్యాటకులు ఉల్లాసంగా ఉత్సాహ ంగా తిలకించారు. పర్యాట కేంద్రమైన ఎత్తిపోతలను 70 అడుగుల ఎత్తు నుండి జాలు వారుతున్న నీటి బిందువులను పర్యాటకులు ఉత్సాహంగా తిలకించారు. పడిపోయిన బ్రిడ్జి నూతన బ్రిడ్జి ఎత్తిపోతల లాంచి స్టేషన్ నాగార్జునకొండ పర్యాటకులతో సందడిగా మారింది. వివిధ రాష్ట్రాల నుండి కార్లు ద్విచక్ర వాహనాల ద్వారా నీటి విడుదల దశ్యాలను తిలకించేందుకు, కార్లు ద్విచక్ర వాహనాలు ద్వారా చేరుకున్న పర్యాటకులు ఆదివారం కావడంతో లాంచి స్టేషన్‌కు రూ. 1,35,000, ఎత్తిపోతలకు రూ.లక్ష ఆదాయం చేకూరినట్లు లాంచ్ యూనిట్, ఎత్తిపోతల అధికారులు తెలిపారు.

ప్రజాశక్తి
గుంటూరు, పల్నాడు
3
సోమవారం 29 సెప్టెంబర్ 2025

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వ్యక్తి దుర్మరణం చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఫిరంగిపురం మండలం, మేరికిపూడి గ్రామానికి చెందిన రామావత్ కృష్ణ నాయక్ (69) ఫంక్షన్లలో హరికథలు చెబుతూ జీవనం సాగిస్తుంటారు. నవరాత్రుల సందర్భంగా ఆయన నిన్న రాత్రి అమీనాబాద్ గ్రామంలోని కొండపై అమ్మవారి హరికథ కార్యక్రమానికి వెళ్లి, ముగించుకుని తిరిగి ఆటోలో మేరికిపూడికి బయలుదేరారు. రాత్రి సుమారు 10 గంటల సమయంలో ఆటో ఫిరంగిపురం వద్దకు చేరు కోగానే ఆటోకు ముందు వెళ్తున్న లారీని డ్రైవర్ రోడ్డు పక్కకు పోని చ్చారు. లారీని ఓవర్‌టేక్ చేయడానికి ప్రయత్నించిన ఆటో అదుపు తప్పి లారీ కుడివైపు భాగాన్ని బలంగా ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న పలు వురికి గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన కృష్ణ నాయక్ అక్కడి కక్కడే మృతి చెందారు. కృష్ణ నాయక్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిరంగిపురం పోలీసులు లారీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు దుర్మరణం

ప్రజాశక్తి - దుర్గి

దుర్గి మిర్చి యాడ్ సమీపంలో ఆదివారం సాయంత్రం జరిగిన రెండు వేరువేరు ప్రమాదాలలో ఇద్దరు మృతి చెందారు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. కంచరగుంట గ్రామానికి చెందిన విద్యార్థి రాయపాటి ఆనంద్ (16) ద్విచక్ర వాహనంపై వస్తు ట్రాక్టర్ ఢీకొనడంతో ట్రాక్టర్ కింద పడి దుర్మరణం చెందాడు. మరో ప్రమాదంలో దుర్గి మండలం ఆత్మకూరు సమీపంలోనే నర్సరీలో పని చేసే కొమరగిరి ఆదినారాయణ (30) ద్విచక్ర వాహనంపై దుర్గి వెళుతుండగా దుర్గి వైపు నుండి వస్తున్న మరో ద్విచక్ర వాహనం ఎదురుగా ఢీకొనడంతో ఆదినారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు. దుర్గి శిల్పాల తయారీ పరిశ్రమలో పనిచేసే జి.రాజుకు ఈ ఘటనలో గాయా లయ్యాయి. రాజును 108 ద్వారా మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రాజుది రెండు చింతల మండలం గోలి గ్రామం. దుర్గి నుండి పని ముగించుకొని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా ఈ ఘటన జరిగింది. మృతి చెందిన ఇద్దరి మృతదేహాలను మాచర్ల ప్రభుత్వాసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. దుర్గి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లెక్కలు చూపమంటే సభ్యులను తొలగిస్తారా..?

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలోని శ్రీ ప్రోలయ వేమన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థాపించి 75 వసంతాలు పూర్తి చేసుకోవడంతో 2022 సంవత్సరంలో పూర్వ విద్యార్థుల సంఘాన్ని ఏర్పాటు చేసి జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్వ విద్యార్థులు మాట్లా డుతూ గ్రామస్తుల సహకారంతో కమిటీ సభ్యులు, సలహా సం ఘం పాఠశాలలో ప్లాటినం భవనం నిర్మించారన్నారు. అయితే తమ బైలాలో రాసుకున్న విధంగా ఇటీవల జరిగిన నూతన ఎన్నిక జరగలేదని, ప్లాటినం జూబ్లీ వేడుకల నుండి ప్లాటినం భవనం నిర్మాణం వరకు విద్యార్థుల, గ్రామస్తుల దగ్గర నుండి వసూలు చేసిన డబ్బుకు పూర్తి రసీదులు చూపించమని అడగ డంతో ప్రస్తుత కమిటీలో ఉన్న వారిని తీసివేసి నూతన కమిటీని ఎన్నుకున్నారని పూర్వ విద్యార్థులు ఆరోపించారు. విలేకరుల సమావేశంలో పూర్వ విద్యార్థి సలహాదారులు, పూర్వ విద్యా ర్థులు బి.వెంకటేశ్వరరావు, నంబూరు కిషోర్, సయ్యద్ సుభాని, మందాళ్ళ వీరారెడ్డి, ఉయ్యూరు ముక్తారెడ్డి, గుజ్జుల బసంతి, ఎస్. వమ్మ పాల్గొన్నారు.

రాజధానిలో మట్టి మాఫియా

ప్రజాశ క్తి - తాడేపల్లి

రాజధానిలో మట్టి మాఫియా రాజ్యమేలుతోంది. అవకాశం ఉన్నప్పుడే నాలుగు రాళ్లు వెనకేసుకోవాలని ఉద్దేశంతో తమ్ముళ్లు ఉవ్విళ్ళూరుతున్నారు. ఉండవల్లి జామాయిల్ తోట సమీపంలోని గుంటూరు ఛానల్ కాలువ కట్ట సమీపంలో ఇటీవల వందలాది ట్రాక్టర్ల నల్ల మట్టి నిలువ చేశారు. ఈ మట్టి రాజధాని గ్రామాల నుండి వచ్చిందా, లేక కృష్ణనదిలోని లంక భూములు నుండి బయటకు తరలించారా అనేది చర్చ నీయంశమైంది. కృష్ణ నది కరకట్ట లోపల పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూముల నుండి ఈ మట్టిని తరలించారనే వాదన వినిపిస్తోంది. సంబంధిత పేద రైతులను మభ్యపెట్టి, కొద్ది మొత్తం సొమ్ము ఇచ్చి బయట మట్టి అమ్ముకొని లక్షలాది రూపాయలు గడిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. కెనాల్ కాలువ కట్ట పక్కన, నివాసాల మధ్య భారీగా నల్ల మట్టి డంపు చేయడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని స్థానిక నివాసస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇంత పెద్ద ఎత్తున నల్ల మట్టి ఎక్కడి నుండి, ఎలా వచ్చింది, ఏ విధంగా

నివాసాల మధ్య నల్ల మట్టి డంపు

డంపు చేశారనేది చిదంబర రహస్యం. అర్ధరాత్రి నుంచి తెల్లవార్లు విశ్రాంతి లేకుండా నల్లమట్టిని అక్కడి నుంచి తరలించి పెద్ద ఎత్తున విక్రయాలు కొనసాగిస్తున్నారు. ట్రాక్టర్ నల్లమట్టి రూ.2500 నుండి రూ.4 వేల వరకు అమ్మకాలు సాగి స్తున్నారు. నల్లమట్టి కావటంతో వాహనదారులు కిందబడుతూ, లేస్తూ ఇబ్బందులు పడుతున్నారు. మట్టి యజమాని ఎవరో తెలియక, ఎవరికి చెప్పాలో అర్థంకాక, స్థానికులు తలలు పట్టుకుకూర్చు న్నారు. అధికారులు దీనిపై స్పందించాల్సిన అవసరం ఉంది.

గుండె జబ్బుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంటూరు

వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఆదివారం అరండల్ పేటలోని అవగాహన కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆరోగ్య సభలో కార్డియాలజిస్ట్ డాక్టర్ వీరంరెడ్డి వివేక్ మాట్లాడుతూ గుండె మానవుని శరీరంలో అతి ముఖ్యమైన అవయవం అని, గుండె పనితీరు సరిగా లేకుంటే మిగిలిన అవయవాలు అనా రోగ్యానికి గురవుతాయని చెప్పారు. షుగర్, రక్తపోటు, కొలెస్ట్రాల్, ఊబకాయం వల్ల గుండె జబ్బులు వస్తాయని, వీటిని అదుపులో ఉంచుకోవాలన్నారు. పొగాకు నమలటం, ధూమపానం, మద్యపానం, ఆహారాన్ని అధికంగా తీసుకోవటం వల్ల, కొన్ని సందర్భాల్లో వంశపారంపర్యంగా కూడా గుండె జబ్బులు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. కొన్ని సందర్భాల్లో గుండె నొప్పికి గ్యాస్ నొప్పికి తేడా తెలియక జాప్యం చేయడం వల్ల ప్రాణాపాయ పరిస్థితికి గురవుతున్నారని ఏమాత్రం గుండెలో నొప్పి అనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించి ఈసీజీ తీయడం ద్వారా వ్యాధిని నిర్ధారణ చేసుకోవాలన్నారు. సభకు కోఆర్డినేటర్‌గా టీ.వీ. సాయిరాం వ్యవహరించగా, సభలో ప్రొఫెసర్ టి.రత్నారావు, రాడికల్ హ్యూమనిస్ట్ నాయకుడు కె.చంద్రశేఖరరావు, ఆస్టర్ రమేష్ హాస్పిటల్ పిఆర్ఒ పి. నరేష్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల కేంద్రమైన చేబ్రోలులోని సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రాఘవేంద్ర ట్యుటోరియల్స్ 1994 బ్యాచ్ విద్యార్థులు అపూర్వ కలయికలో ఆత్మీయ భావాలను పంచుకొని , తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ ఉన్నతికి ఉపాధ్యాయులు అందించి సహకారం మరువలేనిదన్నారు. పాఠశాల కరస్పాండెంట్ గట్టుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ సన్మానం నిర్వహించడం తమ జీవితంలో మరచిపోలేని మధురానుభూతి అని అభివర్ణించారు. మీరు ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న తల్లిదండ్రులను మరువకూడదని సూచించారు. సన్మానం అనంతరం పూర్వ విద్యార్థులు చక్కటి విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాజు, శివరామకష్ణ, పొట్టి శ్రీనివాసరావు, జల్లి నాగరాజుతో పాటు పూర్వ విద్యార్థులు అరుణ, రాజ్యలక్ష్మి, వాసవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చేబ్రోలు

పూర్వ విద్యార్థుల సహకారమే ప్రభుత్వ పాఠశాలకు అభి వృద్ధికి సోపానం అని ప్రధానోపాధ్యాయులు ఏడుకొండలు అన్నారు. ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారా కోడూరులో ఎస్ఎస్‌సి బ్యాచ్ 2000-2001 సంవత్సరం విద్యా ర్థులు ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. తమకు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను సాదరంగా ఆహ్వానించి ఆశీర్వాదాలు తీసుకొని సత్కరించారు. సందర్భంగా ఉపాధ్యాయులు తమ అమూల్య సం దేశాలను అందించారు. కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు రామచంద్రరావు, కృష్ణమూర్తి శ్రీని వాసరావు, ప్రభుదాసు పాల్గొన్నారు.

వినుకొండ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెదకంచర్ల నందు 10వతరగతి చదివిన 2009-10 బ్యాక్ విద్యార్థులు ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. పాఠశాలలో వారి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్యను తీర్చేందుకు ఆర్వో ప్లాంట్ త్వరలో ఏర్పాటు చేస్తామని ఈ బ్యాచ్ ప్రధాన బాధ్యులు యన్. శ్రీరామ్మూర్తి, శివారెడ్డి, కృష్ణ, యం.శివలక్ష్మి, అమరనాథ్, నాగర్జున హామీ ఇచ్చారు. ఉపాధ్యా యులకు ఘన సన్మానం చేసి జ్ఞాపికలను అందజేసారు.

సమాధులు దురాక్రమణలపై ఫిర్యాదు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎస్సి, బిసి, మైనార్టీల ఓట్లను తమకు అనుకూలమైన ఓటు బ్యాంకులుగా మరల్చుకోవడమే పాలక వర్గాల విధి అని బహు జన సమాజ్ పార్టీ తెనాలి నియోజకవర్గ ఇన్చార్జి కారుమంచి సునీల్ సందీప్ అన్నారు. స్థానిక ఐతానగర్ క్రైస్తవ సమాధులు తోటవద్ద సమాధుల దూరాక్రమణలపై ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సునీల్ సందీప్ మాట్లాడుతూ క్రైస్తవ సమాధులు అన్యాక్రాంతంపై గత సోమ వారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో, ఆదివారం తెనాలి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల ఓట్లు పాలకవర్గాలకు ఓటు బ్యాంకుగా మారుతున్నాయి తప్పితే వారి మనుగడకు అవసరమైన అభివద్ధి జరగట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2019లో టిడిపి తరపున పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి క్రైస్తవ సమాధుల స్థల కేటా యింపుపై హామీ ఇచ్చారని, అదే ఏడాది అధికారంలోకి వచ్చిన వైసిపి ముఖ్యమంత్రి ఏకంగా స్థలం కేటాయిస్తూ నిధులు ప్రకటిం చారని గుర్తుచేశారు. ఎవరికివారు ప్రగల్భాలు పలకడమే తప్పా వాస్తవంగా ఏ ప్రభుత్వం స్థలం కేటాయించలేదని చెప్పా రు. మరోపక్క కొందరు సమాధుల్లో గృహనిర్మాణాలు చేపడు తున్నారని, ఈ సాంప్రదాయం కొనసాగితే పేదవారి భూస్థాపితా నికి గజం స్థలం కూడా దొరకని పరిస్థితి నెలకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్వయంగా తమ పితరుల సమాధులు ఆక్రమణలకు గురైనట్లు ఐతానగర్ ప్రాంతానికి చెందిన గెడ్డటి

సిఐ రాముల నాయక్‌కు ఫిర్యాదు చేస్తున్న జయ ప్రకాష్

ప్రకాష్ బాబు చెప్పారు. స్థానికంగా ఓ వైద్యురాలు మృతదేహం లేకుండా సమాధి నిర్మించారన్న ఆరోపణలు ప్రస్తుతం తెనాలిలో చర్చనీయాంశంగా మారిందన్నారు. సమాధి నిర్మాణంపై ఎటు వంటి వివరాలు, చిరునామా లేకపోవడం వైద్యురాలుపై వస్తున్న ఆరోపణల్లో బలం చేకూరుతుందన్నారు. ఇదే తరహాలో సమా ధులు ఆక్రమణలకు గురైతే తమ కుటుంబ సభ్యుల సమాధులు కళ్లారా చూసుకోలేని దుస్థితి నెలకుంటోందని విచారం వ్యక్తం చేశారు. క్రైస్తవుల సమాధుల తోటకు కేటాయించిన స్థలం నిండు కోవడంతో మరో ప్రాంతంలో స్థలం కేటాయించాలని గత ప్రభు త్వాలకు విన్నవించినా ఫలితంలేదని ఐతానగర్ బాప్టిస్ట్ చర్చి కార్యదర్శి తెనాలి ఆనంద్‌కుమార్ తెలిపారు. గెడ్డటి జ్ఞానరాజు, బొనిగల ప్రదీన్, కోండ్రు రాజు, కొమ్ము వర్మ, కంచర్ల సుమంత్, పిల్లి క్రాంతి, కొప్పుల అనిల్, బొనిగల ప్రవీణ్ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

కోడూరి రాంబాబు ప్రమాణస్వీకారం

ప్రజాశక్తి - పెదనందిపాడు

కూటమి నాయకుల చొరవతో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించి పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు చేసిందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి,రామాంజనేయులు అన్నారు. పెద నందిపాడు మార్కెట్‌యార్డ్‌లో ఆదివారం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎంపికైన కోడూరి రఘురామారావు (రాంబాబు), ఏబీ పాలెం సొసైటీ చైర్ పర్సన్‌గా ఎంపికైన సయంపు శివపార్వతి, ఇద్దరితో ఎమ్మెల్యే రామాంజనేయులు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుం దన్నారు. మాజీ మంత్రి డాక్టర్ మాకినేని పెదరత్తయ్య మాట్లా డుతూ పార్టీలో విభేదాలు విడనాడి పార్టీ అభివృద్ధికి కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు. నూతన మండల పార్టీ అధ్య క్షులు కోడూరి రాంబాబు మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన నాయకులకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్ల మెంట్ నియోజకవర్గ నాయకులు జంపని హను మంత రావు, రావిశివరామకృష్ణయ్య, ఆళ్లవెంకట్ పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో గుండె సమస్యలు దూరం

- లలితా హాస్పిటల్ అధినేత డాక్టర్ రాఘవశర్మ

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తు మరణాలలో గుండె జబ్బులే ప్రధాన కారణమని, ముందుస్తు నివారణ చర్యల ద్వారా లక్షల మంది ప్రాణాలు కాపాడవచ్చని లలితా హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాఘవశర్మ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 29న వరల్డ్ హార్ట్ డే నిర్వహించుకుంటున్న సందర్భంగా ఈ ఏడాది వరల్డ్ హార్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 'ప్రతి గుండె చప్పుడు విలువైనదే' అనే నినాదం ఇచ్చిందన్నారు. గత దశాబ్దంలోనే కార్డియోవాస్క్యులర్ డిసీజ్ వలన మరణాలు దాదాపు రెండింతలయ్యాయని తెలిపారు. . ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 2.05 కోట్లకు పైగా మరణాలు గుండె సంబంధిత వ్యాధుల వలన సంభవిస్తున్నాయని, వీటిలో 80శాతం వరకు మరణాలను ముందస్తు పరీక్షలు, సకాలంలో వైద్యం, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించడం ద్వారా నివారించవచ్చని చెప్పారు.భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందన్నారు. మన దేశంలో నమోదవుతున్న మొత్తం మరణాల్లో 27శాతం గుండె సంబంధిత వ్యాధులవల్లే జరుగుతున్నాయని, తాజాగా వెలువడిన గణాంకాల ప్రకారం, ప్రతి 1 లక్ష జనాభాకి 272 మంది గుండె వ్యాధులతో మరణిస్తున్నారని తెలిపారు. ఇది ప్రపంచ సగటు (235/1,00,000) కంటే ఎక్కువని చెప్పారు. ప్రతి ఒక్కరూ గుండెజబ్బుల హెచ్చరిక సంకేతాలను గుర్తించి, క్రమం తప్పకుండ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, రోజూ వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం అలవర్చుకోవాలని చెప్పారు. ప్రతి ఒక్కరు రక్తపోటు, షుగరు, కొలెస్ట్రాల్ కాలానుగుణంగా సంవత్సరానికి ఒకసారి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ధూమపానం మానుకోవాలి, ఒత్తిడిని నియంత్రించాలని చెప్పారు.ఛాతి నొప్పి, ఆయాసం, గుండె వేగంగా కొట్టుకోవడం వంటి హెచ్చరిక సంకేతాలను గుర్తించి వెంటనే వైద్య సహాయం పొందాలని సూచించారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - కారంపూడి : కారంపూడి పట్టణంలోని ఇందిరాగాంధీబొమ్మ సెంటర్‌కు చెందిన వెంకటకోటయ్య కూలి పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం వెంకట కోటయ్య ఓ ఇంటి వద్ద చెట్టు కొడుతుండగా చెట్టు కొమ్మ 33 కె.వి పెద్దలైన్ తీగకు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. వెంకటకోటయ్యకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

పెట్రోల్ బంకుల్లో మౌలిక, ప్రాథమిక వైద్య సదుపాయాలు కరువు

బంకులో పెట్రోలు పడుతున్న సిబ్బంది

ప్రజాశక్తి - చిలకలూరిపేట

పట్టణంలో చుట్టూ ప్రక్కల షుమారుగా 14 పెట్రోల్ బంకులున్నాయి. వాటిల్లో పెట్రోల్, డీజిల్ కాళీ కొట్టటానికి, ఇతర పనులకు ఒకొక్క బంకులో ఒకొక్క షిఫ్ట్‌లో ఆరుగురు చొప్పున మూడు షిఫ్టులకు 18 మంది, మేనేజర్ ఇతరులతో మొత్తం 20 మంది ఉండాలి. అంటే పట్టణంలో ఉన్న మొత్తం 14 బంకుల్లో సుమారు 400మంది సిబ్బంది ఉండాలి అయితే ప్రస్తుతం 20 0/250 వందల మందితోనే పనులు చేయిస్తున్నారు. ఇదో ఎత్తయితే వాహనదారులకు కనీస సౌకర్యాలు కల్పించటంలో విఫలమైన పెట్రోల్ బంకు యాజమాన్యాలు కనీసం అక్కడ పని చేసే వారికీ ఎలాంటి సౌకర్యాలు లేవు. అనుకోని ప్రమాదాలు సంభవించినపుడు వాటర్ స్టోరేజీ గ్యాస్ పైపులు ఇసుక, వాటర్, బకెట్లు మంటలను అదుపు చేసే గ్యాస్ పరికరాలు కొన్ని బంకుల్లో సక్రమంగా లేవు. అన్నింట్లో కొన్ని సౌకర్యాలు ఉంటే మరి కొన్నింట్లో కొన్ని సౌకర్యాలు ఉండటం లేదు. కనీసం మరుగుదొడ్లు కూడా ఉండవు. గాలి కొట్టేందుకు మిషన్లు ఉంటాయి కానీ అవి ఎప్పుడూ పని చేయవు.. ఒకవేళ పని చేసినా కుర్రాళ్ళు ఉండరు. అక్కడ 8గంటలకు బదులు 12,14 గంటల పనులను చేయించుకుంటూ కనీసం ఓటి కూడా ఇవ్వటం లేదని సిబ్బంది వాపోతున్నారు. ఎటిఎం క్రెడిట్, డెబిట్ కార్డుల స్వైపింగ్తో వినియోగదారుల నుంచి రెండుశాతం అదనంగా వసూలు చేస్తున్నారు. పట్టణ గ్రామ ప్రాంతాలల్లో ఏటీఎం సెంటర్లు పని చేయని సమయాల్లో, విని యోగదారులకు అత్యవసర సమయాల్లో రెండున్నర శాతం అదనంగా వసూలు చేస్తున్నారు. తనిఖీలు చేయ వలసిన అధికారులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా తనిఖీ అధికారులు అన్ని బంకులలో తనిఖీలు నిర్వహించి అన్ని సౌకర్యాలు ఉన్నాయో లేవో పరిశీలించాలని, సిబ్బంది పని గంటలు విషయాల్లో తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



శుభాకాంక్షలు తెలుపుతున్న కమలాకరరావు, మోషే

రాష్ట్ర ఆప్తమాలజిస్ట్ నిపుణుల సంఘ అధ్యక్షునిగా డాక్టర్ ఏఏవి రామలింగారెడ్డి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రాష్ట్ర ఆప్తమాలజిస్ట్ నిపుణుల సంఘ అధ్యక్షునిగా నరసరావుపేట డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీ విజన్ సూపర్ స్పెషాలిటీ ఐ హాస్పిటల్ (అశ్విని నేత్రాలయం) అధినేత డాక్టర్ ఏఏవి రామ లింగారెడ్డి ఎన్నికయ్యారు. వెనకబడిన జిల్లా పల్నాడు జిల్లాలో కంటి ఆసుపత్రి స్థాపించి పేద ప్రజలకు ఉచిత కంటి వైద్య శిబిరాలు, కంటి సంబంధిత వ్యాధుల పట్ల అవగాహన సదస్సులు నిర్వహించారు. తక్కువ ఖర్చుతో కంటి ఆపరేషన్లు చేసి పల్నాడు జిల్లాలో పేరు ప్రఖ్యాతులు గడించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖులు, తోటి వైద్య లు డాక్టర్ ఏఏవి రామలింగారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ రామలింగారెడ్డిని సన్నిహితులైన విశ్రాంత ఎంఈఓ స్వర్ణ కమలాకరరావు, ఉపాధ్యాయ సంఘం నాయకులు మోషే ఆదివారం గుంటూరు రోడ్డులోని హాస్పిటల్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

మహాకవి గుర్రం జాషువాకు ఘన నివాళి

జాషువాకు నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన మహాకవి కవి కోకిల గుర్రం జాషువా అని సిపిఎం కార్యదర్శి బొంకూరి వెంకటేశ్వర్లు అన్నారు. గుర్రం జాషువా 130 జయంతిని పురస్కరించుకొని ఆ మహనీయుడి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బొంకూరి మాట్లాడుతూ వివక్ష, అసమానతలు అంటరానితనంలో నుండి పుట్టుకు వచ్చిన మహాకవి గుర్రం జాషువా అని, ఆయన సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు పోరాడిన మహనీయుడన్నారు. ప్రతి ఒక్కరు జాషువాని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కార్యక్రమాలు సిఐటియు జిల్లా నాయకులు కే.హనుమంత రెడ్డి, సిపిఎం నాయ కులు శివరామకష్ణ, వెంకటప్పయ్య, రామకష్ణ, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

నివాళి అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

మహాకవి గుర్రం జాషువా 130వ జయంతి సందర్భం గా పల్నాడు జిల్లాకు మహాకవి గుర్రం జాషువా పేరు పెట్టాలని ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్రజాసంఘాల నాయకులు ప్రధాన సెంటర్లోని జాషువా విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుజాతి కీర్తిప్రతిష్టలను దేశానికి చాటి చెప్పిన కవి గుర్రం జాషువా అని, సమాజంలోని అస మానతలను అంటరానితనాన్ని కుల నిర్మూలనకు కవిత్వాన్ని ఆయుధంగా చేసు కొని సమాజాన్ని మేల్కొ ల్పిన విశ్వ నరుడు గుర్రం జాషువా అని కొనియాడారు. కార్య క్రమంలో దళిత బహుజన బీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగుజార్జి, శ్రీ వీర బ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, బీసీ సంఘం అధ్యక్షు రాలు జ్యోతి, జమ్మలమడక మాజీ ఎంపీటీసీ పరిమళ రాజా రావు, రజక వృత్తిదారుల సంఘం డివిజన్ కార్యదర్శి బొడ్డు పల్లి ఈశ్వరయ్య, ఇ.శ్రీనివాసులు, రాంబాబు పాల్గొన్నారు.

వినుకొండ : గుర్రం జాషువా కలలు కన్న, అలుపెరగని పోరాటం చేసిన నవ సమాజ స్థాపనే ఆయనకు ఇచ్చే అస లైన నివాళి వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజ నేయు లు అన్నారు. కవిగా, సామాజిక ఉద్యమకారుడిగా, ఎమ్మెల్సీ గా, పద్మభూషణ్ అవార్డు గ్రహీతగా ఈ ప్రాంతానికి ఆయన అనితర సాధ్యమైన గుర్తింపును తీసుకు వచ్చారంటూ కొని యాడారు. మున్సిపల్ ఆఫీసు జాషువా కళా ప్రాంగణంలో జాషువా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ కవితల ద్వారా సమాజంలో గొప్ప మార్పు కోసం పునాది వేసిన అభ్యుదయవాది గుర్రం జాషువా అన్నారు. సమాజంలోని అసమానతలపై పోరాడిన జాషువా బాటలోనే యువత నడవాలని పిలుపునిచ్చారు. గుర్రం జాషువా గుర్తుగా స్థానిక ఎన్నెస్పీ మైదానంలో ఆధునిక డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణంలో జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో శాఖా గ్రంథా లయంలో ఆది వారం మహాకవి జాషువ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేవుళ్ళను కథా వస్తువుగా తీసుకుని కవులు కావ్యాలు రాస్తుంటే, జాషువ ఒక దళితుడిని కథా వస్తువుగా తీసుకుని గబ్బిలం, అ నాథ వంటి కావ్యాలు రాసారన్నారు. పేదల, దళితుల ఆవేదనలు, ఆక్రందనలు తన రచనల్లో దర్శనమిస్తాయన్నారు. తొలుత గ్రంథాలయం ఎదురుగా ఉన్న మహాకవి జాషువ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ సందర్భంగా నిర్వ హిం చిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేసారు. కార్యక్రమంలో గార్డ్స్ అధ్యక్షు రాలు దాసరి ధనలక్ష్మీ, గార్డ్స్ సలహాదారులు, మాజీ ఏజీపి దాసరి చిట్టిబాబు, రిటైర్డ్ డిఈఓ కనుమూరి జాషువ, జాషువ సిద్ధాంత భూమిక ఉపాధ్యక్షులు మద్దుల వేంకట కోటయ్య, సాహితీ విమర్శకులు డాక్టర్ పీవీ సుబ్బారావు, బి.అజయ్ బాబు, గోరంట్ల నారాయణ, దార్ల బుజ్జిబాబు, గుంజి వీరాంజనేయులు, జెర్రిపోతుల బుల్లిబాబు, గ్రంథా లయ ఇంచార్జ్ అధికారి డి.వీర్రాజు, సరోజినీ పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో...

సత్తెనపల్లిలో..

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కవి కోకిల పద్మభూషణ్ గుర్రం జాషువా తన రచనలతో వివక్షతకు గురవుతున్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య అన్నారు. ఆదివారం స్థానిక పుతుంబాక భవన్ లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన గుర్రం జాషువా 130 వ జయంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కౌలు రైతు సంఘం మండల నాయకులు పెండ్యాల మహేష్ అధ్యక్షత వహించారు. పాములయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ అతిపెద్ద కుటుంబంలో జన్మించిన గుర్రం జాషువా ఆనాటి సమాజంలో అనేక వివక్షతలకు గురైనప్పటికి విద్యను అభ్యసించి సాహితీ అయ్యారని అన్నారు. వివక్షకులు వ్యతిరేకంగా అనేక రచనలు చేశారని అన్నారు. గబ్బిలం నేతాజీ బాపూజీ స్వప్న కథ కాందిచీకుడు, ముంతాజ్ మహల్ అనేక రచనలు చేశారని గబ్బిలం నవల మంచి ప్రాచుర్యం పొందినదని అన్నారు. ముప్పది కోట్ల దేవతలు ఎగబడేలా చేసినా పేదవాడి పరిస్థితి ఎంత దారుణంగా ఉందో గుర్రం జాషువా తన రచనల్లో చూపించారు అని అన్నారు. ప్రతిమలకు పెళ్లిళ్లు చేసి సంపద మొత్తం ఖర్చు చేస్తారు కానీ పేదవాడికి గంజి నీళ్లు ఇవ్వటానికి కూడా మనస్కరించదని ఆయన తన రచనల్లో ఎత్తి చూపించారని అన్నారు. 'రాజులు బతుకుదురు రాళ్లపైన సుఖివి జీవించు ప్రజల నాలుకల పైన' అని తన రచనల్లో సమాజాన్ని మేల్కొల్పారని అన్నారు. 17వ వార్డులో జరిగిన గుర్రం జాషువా,భగత్ సింగ్ జయంతి వేడుకలు ఎస్ఎఫ్ఐ మండల నాయకులు డి అమూల్య వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆమె గుర్రం జాషువా, భగత్ సింగ్‌ల త్యాగాలను కొనియాడారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో సిఐటియు రాష్ట్ర నాయకులు గుంటూరు విజయకుమార్, ఐద్వా నాయకులు ధరణికోట విమల, చేనేత కార్మిక సంఘం నాయకులు కట్ట శివదుర్గారావు, అనుముల వీరబ్రహ్మం, ప్రజానాట్యమండలి నాయకులు పొట్టి సూర్యప్రకాశరావు, ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటుపల్లి రజిని, సిఐటియు నాయకులు హరిపోతురాజు, రాజకుమార్,యువజన సంఘం నాయకులు కార్తీక్, ఆవాజ్ సంఘం నాయకులు షేక్ మస్తాన్ వలి, పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం సభ్యులు అనంత వెంకట నారాయణ, పులిపాటి రామారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కుల,మత, వర్ణ వివక్షలను తన కలం అనే ఆయుధంతో అనేక రచనలు రచించి మహాకవి గుఱ్ఱం జాషువా సమాజంలో స్ఫూర్తి నింపారని శ్రీనాథ్ సాహితీ పరిషత్ - ఆంధ్ర చైతన్య గ్రూప్ కార్యదర్శి స్వర్ణ చినరామి రెడ్డి అన్నారు. నరసరావుపేట శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ అధ్యక్షతన జరిగిన కవి కోకిల గుర్రం జాషువా 131 జయంతి సభలో చిన

వినుకొండలో ఎమ్మెల్యే ఆంజనేయులు, తదితరులు

రామిరెడ్డి మాట్లాడుతూ సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు తన జీవితాన్నే ధారపోసి "విశ్వనరుడను నేను" అని సగర్వంగా చాటారన్నారు. ఆయన రచనలు ఉన్నంత కాలం గుఱ్ఱం జాషువా ప్రజల హదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. జాషువా ప్రతి రచనలో మానవతా వాదం తొణికి సలాడుతుందని తెలిపారు. నేతాజీ, బాపూజీ, రవీంద్ర నాథ్ ఠాగూర్ ,సర్వేపల్లి రాధాకష్ణన్, బిఆర్ అంబేద్కర్, ఛత్రపతి శివాజీ, గొప్ప వీరనారీలు, మహనీయుల గురించి తన కావ్యాల్లో పొందుపరిచారని చెప్పారు. కవిగా లెక్కలేనన్ని రచనలు చేశారని తెలుగు భాషా సంస్కృతికి ప్రతినిధి అని కొని యాడారు. ఆయన బాటలో నేటి తరం రచనలు చేసి ముందుకు సాగాలని అన్నారు. జాషువా పద్యాలు పండి తులే గాక పామరులు కూడా అలవోకగా పాడగల గడం జాషువా గొప్పతనానికి నిదర్శనమన్నారు. గుఱ్ఱం జాషువా జీవితాన్నే సాహిత్యంగా మలిచారని ఆయన స్ఫూర్తితో దేశంలో కుల మతాలు, అసమానతలపై అధ్యయనం చేసి సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలన్నారు. సాంప్రదాయమైన చందోబద్ధమైన కవిత్వాన్ని అందించిన మహోన్నత వ్యక్తి జాషువాను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పల్నాడు జిల్లాకు గుఱ్ఱం జాషువా పేరు పెట్ట టం సముచితమని బత్తుల మురళి అన్నారు. కార్యక్రమంలో ఏపిజిఇఏ సంయుక్త కార్యదర్శి షేక్‌బాజీ, ఉద్యోగులు, వివిధసంఘాల నాయకులు కామినేని రామారావు, పివిఎస్ ఆర్ ప్రసాదరావు, వీరాంజనేయులు, కృష్ణయ్య, పమ్మి వెంకట రెడ్డి, అమ్మ జిలాని, రెడ్డి జాలయ్య, పిన్నింటి వీర బ్రహ్మం పాల్గొన్నారు. గాయకులు రంజిత్ కుమార్ గుఱ్ఱం జాషువా రచించిన స్మశాన వాటిక పద్యాలను ఆలపించారు.



ఈపూరులో...

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఈపూరు శాఖ గ్రంథాలయంలో గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఈపూరు సెంటర్లో ఎమ్మార్పీఎస్ నాయకులు గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి గంటా శ్రీనివాసరావు, గుర్రం జాషువా సేవా కమిటీ సభ్యులు కాకాని నాగేశ్వరరావు, బందెల కన్నయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు స్వర్ణ ముసలయ్య,పేరయ్య, ఎల్లయ్య పాల్గొన్నారు.

విజయపురిసౌత్‌లో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

కుంచనపల్లిలో, గుండిమెడలో జాషువా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఐటియు, సిపిఎం నాయకులు, దుగ్గిరాలలో జాషువాకు నివాళులు

కుల వివక్షకు వ్యతిరేకంగా రచనలు చేసిన ఆధునిక కవి జాషువా

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కుల వివక్షకు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా తన రచనల ద్వారా పోరాటం చేసిన ఆధునిక కవి గుర్రం జాషువా అని సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. ఆదివారం కుంచనపల్లి అంబేద్కర్ సెంటర్ వద్ద నవయుగ గుర్రం జాషువా 130వ జయంతి కార్యక్రమం సిఐటియు నాయకులు నల్లపు కిషోర్‌బాబు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. తొలుత జాషువా చిత్రపటానికి సిఐటియు తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ పూలమాలవేసి నివాళులర్పించారు. నేతాజీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి జాషువా కుల వివక్షకు, అంటరానితనానికి గురయ్యారని అన్నారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న అంటరానితనాన్ని, మూఢనమ్మకాలను రూపుమాపేందుకు జాషువా అనేక రచనలు చేశారని అన్నారు. జాషువా రచనలలో ఫిరదౌసి, గబ్బిలం వంటి రచనలు సమాజాన్ని ఆలోచింపజేసే విధంగా ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కుంచనపల్లి గ్రామ అధ్యక్షులు అమ్మిశెట్టి రంగారావు, సిఐటియు గ్రామ నాయకులు కోలంటి శ్యామల, టి.దయామణి, ఎం.వెంకటరమణ, లెనిన్, దానియేలు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

గుండిమెడలో..

అంటరానితనం, వివక్ష పోవాలని సమ సమాజ స్థాపన కోసం తన రచనలతో సమాజాన్ని మేల్కొల్పిన నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అందరికీ ఆదర్శప్రాయుడని సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. జాషువా జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ అధ్యక్షత వహించారు. తొలుత జాషువా చిత్రపటానికి సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు దొంతిరెడ్డి వెంకటరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు పోవాలని, సమాజ మార్పు కోసం ఆయన చేసిన రచనలు ఎంతో ప్రాచుర్యం పొందాయని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం గుండిమెడ శాఖా కార్యదర్శి నాగపోగు విజయరాజు, బత్తుల సంసోను, పి.బాబురావు, నాగరాజు, ఎం.చిన్న, ఎం.గురవయ్య, కోటేశ్వరరావు, జి.బాబురావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

అసమానతులు లేని సమాజం కోసం అంటరానితనం నిర్మూలన కోసం అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి ప్రముఖ కవి గుర్రం జాషువా అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జెట్టి బాలరాజు కొనియాడారు. గుర్రం జాషువా జయంతి సందర్భంగా స్థానిక దళితవాడ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్.యోగేశ్వరావు, సిఐటియు మండల కార్యదర్శి జి.శ్రీనివాసరావు, బాబు, మనోహర్, రాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గుంటూరు

మానవతావాది, విశ్వనరుడు జాషువా అని అంబేద్కర్ విశ్వవిద్యాలయం, శ్రీకాకుళం గ్రంథాలయ విభాగపు ఆచార్యులు కారసాని శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం జాషువా జయంతి సందర్భంగా గుంటూరులోని జాషువా స్మారక జ్ఞాపిక (సమాధి) వద్ద సచివాలయ సిబ్బంది, సాహిత్య అభిమానులు పాల్గొని పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రచయిత అనిల్ కుమార్ దారివేముల మాట్లాడుడారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది లింగాల అజయ్ కుమార్, పలకలూరి నటరాజ్, బ్రహ్మం, మార్టూరు అజయ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన జాషువా విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో జాషువా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని జాషువా విగ్రహానికి సమితి బృందం పూల మాలలువేసి నివాళులర్పించింది. ఈ సందర్భంగా పలువురు వకలు మాట్లాడుతూ జాషువా రచనలు కుల వివక్ష ను అంత మందించేందుకు, ఆ దిశగా అట్టడుగు వర్గాలను చైతన్య పరిచేందుకు ఎంతగానో ప్రభావితం చూపాయన్నారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షులు పినపాటి రవికుమార్, ఇందుపల్లి రాజారాం, కె.రమేష్, భాస్కరరావు, వర్మ, పలువురు సమితి సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు

నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా అని ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నాయకులు గేరా మోహనరావు పేర్కొన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో జాషువా జయంతి ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ నిర్వాహకులు డి.శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. మోహనరావు మాట్లాడుతూ నేటి నేటి యువత జాషువా జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు వెలినేని శివయ్య, కొలగాని మంజుల, విజయ్, విద్యార్థులు పాల్గన్నారు.

గుంటూరు సుందరయ్య నగర్‌లో..

ప్రజాశశక్తి - గుంటూరు

స్థానిక 41వ డివిజన్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య నగర్, సిహెచ్.హరిబాబు స్మారక భవన్‌లో మహాకవి గుర్రం జాషువా జయంతి నిర్వహించారు. ఆది నికల్స్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో షేక్.ముస్తాక్ జాషువా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి ర్పించారు. స్థానిక సిపిఎం శాఖ కార్యదర్శి గోనె లూదర్‌పాల్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయుడు పద్మ, అచ్యుత్ కుమారి మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

గుంటూరు సుందరయ్యనగర్‌లో, తెనాలి, పెదనందిపాడులో జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

ప్రజాశక్తి - మంగళగిరి

స్వాతంత్ర పోరాటంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భగత్ సింగ్ చేసిన కృషి మరువలేనిదని, ఆయన ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాలని డివైఎఫ్ఐ నాయకులు ఎం.నాగేశ్వరావు, ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు ఎం.బాలాజీ కోరారు. భగత్ సింగ్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక గాలిగోపురం సెంటర్లోని ఆయన విగ్రహానికి డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం చిన్నతనంలోనే భగత్ సింగ్ ప్రాణాలను ప్రాణంగా పెట్టారని అన్నారు. భగత్ సింగ్ ఆనాడే మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించారని అన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు ఎస్ గణేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, అబ్దుల్ హుస్సేన్, సిపిఎం సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, పి.బాలకృష్ణ, ఎయిమ్స్ ఓవర్కర్స్ యూనియన్ నాయకులు కె.బుజ్జి బాబు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు

లంకగ్రామాల్లో పర్యటిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రకాశం బ్యారేజి వద్ద వరద నీటి ప్రవాహం

లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి మనోహర్

ప్రజాశక్తి - కొల్లిపర

కృష్ణా నదికి భారీ వరద పొంచి ఉందని, లంక గ్రామాల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు. ఆదివారం కొలిపర మండలంలోని బొమ్మువానిపాలెంలో ఆయన పర్యటించారు. మంత్రి మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారన్నారని, పునరావాస కేంద్రాలు ఏర్పాటుకు అధికారుల సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామస్తులు నదిలో ప్రయాణించడం కానీ, ఈతకు వెళ్లడం కానీ చేపలు పట్టడం గానీ చేయరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహశీల్దార్ గోపాలకృష్ణ, సర్పంచి రజిని, ఎస్ఐ కోటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

కృష్ణానదికి కొనసాగుతున్న వరద ప్రవాహం

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణా నదిలో ఆదివారం వరద ప్రవాహం కొనసాగుతోంది. అధికారులుప్రకాశం బ్యారేజి వద్ద రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. రాత్రికి వరద ప్రవాహం 6.5 లక్షల క్యూసెక్కుల వరకు పెరిగే అవకాశం ఉంది. యాత్రికులు పుష్కర ఘాట్లవైపు వెళ్ళవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

అధికారుల అప్రమత్తం

ప్రజాశక్తి - దుగ్గిరాల

కృష్ణా నది నీటి ప్రవాహం పెరుగుతుండటంతో మండలం లోని అధికార యంత్రం అప్రమత్తమైంది. ఆదివారం మధ్యాహ్నం ప్రకాశం బ్యారేజీ నుండి దిగువకు విడుదల చేస్తున్న నీరు ఆరు లక్షల మూడు వేల క్యూసెక్కు లకు చేరింది. దీనితో దిగువ ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఐ.సునీత కోరారు. అన్ని శాఖల అధికారులు ముఖ్యంగా రెవెన్యూ పంచాయతీరాజ్ పోలీస్ జలవనుల శాఖ విద్యుత్ శాఖ అధికారులు సిద్ధంగా ఉండాలని ఆమె కోరారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న సిఐటియు నాయకులు

గాయపడిన వ్యక్తికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పెదకాకాని

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన సిఐటియు సభ్యులు, ఆటో మెకానిక్ మహమ్మద్ రబ్బాని కుమారుడు రహమత్ ఆలీకి స్థానిక సిఐటియు నాయకులు ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ మాట్లాడుతూ రహమత్ ఆలీ చెన్నైలో ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ బైక్‌పై గుంటూరు ఇంటికి వస్తుండగా నెల్లూరు వద్ద రోడ్డు ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఆలీకి కుడి భుజం జారిపోయి నరాలు కట్ అయ్యాయన్నారు. హాస్పటల్‌లో సర్జరీకి ఇప్పటికీ ఆరు లక్షలు ఖర్చు అయ్యాయని, ఇంకా రెండు సర్జరీలు చేయాలని వైద్యులు చెప్పారని తెలిపారు. ఈ సమాచారం తెలుసుకున్న తండ్రి రబ్బానికి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ 20 రోజుల క్రితం రబ్బాని మృతిచెందరన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి, ఆటో స్టాండ్ యూనియన్ అధ్యక్షులు కొల్లికొండ ఏడుకొండలు, ఉపాధ్యక్షులు షేక్ ఇస్మాయిల్, ప్రధాన కార్యదర్శి డి.వెంకట్రామిరెడ్డి, ట్రెజరర్ బి.యాకోబు, నాయకులు టి.సాంబశివరావు, ఎం.కొండలరావు పాల్గొన్నారు.

కదంబ వనవాసిని అలంకరణలో అమ్మవారు

ప్రజాశక్తి - పెదకాకాని

దసరా ఉత్సవాలలో భాగంగా స్థానిక శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు కదంబ వనవాసినీదేవి అలంకారంలో ఆదివారం భక్తులు దర్శనమిచ్చారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు, ఉచిత అన్న ప్రసాదం, తాగునీరు పారిశుధ్యం వంటి ఏర్పాటు చేశారు. ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్, ఆలయ సిబ్బంది, అర్చకులు దగ్గరుండి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

కదంబ వనవాసిని దేవిగా అమ్మవారు

మాట్లాడుతున్న మంత్రి సవిత

విద్యతోనే కురుబల ఉన్నతి సాధ్యం

ప్రజాశక్తి - మంగళగిరి

విద్యతోనే కురుబల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఐక్యమత్యంతో కురుబలు మెలగాల్సిన అవసరముందన్నారు. అమరావతిలో భక్త కనకదాస విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. మంగళగిరిలో ఆర్ ఆర్ కన్వెన్షన్‌లో ఆదివారం జరిగిన కురుబ, కురువ, కురుమ సామాజిక వర్గీయుల రాష్ట్ర స్థాయి ఆత్మీయ సమ్మేళనం జరిగింది. మంత్రి సవిత మాట్లాడుతూ విద్యతోనే పేదరికం దూరమవుతుందని, అన్ని రంగాల్లోనూ ఉన్నతి సాధ్యమవుతుందని తెలిపారు. కురుబ, కురుమ, కురువ పేద విద్యార్థులకు అండగా నిలుద్దామని, అందుకు తాను వ్యక్తిగతంగా ఎల్లవేళలా సాయమందిస్తానని తెలిపారు. అమరావతిలో భక్త కనకదాస కాంస్య విగ్రహం ఏర్పాటు కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుబ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప, వివిధ జిల్లాలకు చెందిన కురుబ, కురుమ, కురువ సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ర్యాలీనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ప్లాస్టిక్ నిషేధ అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్లాస్టిక్ వస్తువుల నిషేధం పట్ల ప్రజలకు విస్తృత ప్రచారం చేసేందుకు నరసరావుపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ర్యాలీలో పాల్గొని ప్రజలకు గుడ్డ సంచులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి, భూమికి, జీవ వైవిధ్యానికి, మానవాళికి కలిగించే దుష్ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలు తమ రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నివారించాలనీ, ప్లాస్టిక్ రహిత పట్టణాన్ని నిర్మించాలని అన్నారు.ప్లాస్టిక్ నిషేధం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అక్టోబర్ 2 నుంచి అన్ని మున్సిపల్ కార్పొరేషన్లలో ప్లాస్టిక్ పూర్తి నిషేధం అమలవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ర్యాలీలో మున్సిపల్ సిబ్బంది, ఎన్‌జీఓ సభ్యులు, టిడిపి నాయకులు ప్లకార్డులు, బ్యానర్లు పట్టుకొని ప్లాస్టిక్ వాడకానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్న మహిళలు

ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని స్థానిక షరాబు బజార్‌లో 30వ వార్షికోత్సవ బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పోలిశెట్టి సుశీల ఆధ్వర్యంలో సంతానగిరి బతుకమ్మ ఉత్సవాల పేరుతో మూడు దశాబ్దాలుగా జరుగుతున్నాయి. ఉత్సవాల నేపథ్యంలో ఆదివారం మహిళలు రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి పూజలు నిర్వహిస్తున్నారు. మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, కోలాట ప్రదర్శనలు చేశారు. చివరిరోజైన విజయదశమి సాయంత్రం మహిళలు బతుకమ్మను నిమజ్జనం చేయటంతో ఉత్సవాలు ముగుస్తాయి.

డిజిటల్ బుక్కును ఆవిష్కరిస్తున్న పిన్నెల్లి, తదితరులు

పిన్నెల్లిచే డిజిటల్ బుక్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ పలనాడు జిల్లా అధ్యక్షులు, మాచర్ల మాజీ శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వైఎస్‌పీ నాయకులు కార్యకర్తలతో కలిసి డిజిటల్ బుక్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం వలన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు పడే కష్టాలు, బాధలను పొందుపరిచేందుకు డిజిటల్ బుక్ దోహదపడుతుందన్నారు. వెల్దుర్తి, దుర్గి, కారంపూడి, రెంట చింతల మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయం తక్కువ,వ్యయం ఎక్కువ

దిగుబడి రాక-మద్దతు ధర లేక
రైతులు ఆందోళన చెందుతున్న వైనం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రైతులు పండించిన పంటలకు ధరలేక కుదేలవుతున్నారు. ప్రభుత్వం నుంచి మద్దత్తు ధరలు, సాయంలేక వ్యవసాయం చేయలేని స్థితిలో ఊరికే ఉండలేక కూరగాయలు, ఆక కూరలను సాగు చేద్దామంటే వాటి ధర లూనేల చూపులు చూస్తున్నాయి. ఆరుగాలం కష్టపడి పండించిన పంటలకు ధరలను కల్పించాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడంతో రైతులు ఆర్థికంగా చితికి పోతున్నారు. కూరగాయ పంటలను సాగు చేయాలంటేనే రైతులు వెనకంజ వేసే పరిస్థితి నెలకొంది. రైతుల లోగిళ్లలో పంటలు మగ్గి పోతున్న పరిస్థితులు (పోయిన సంవత్సరం పొగాకు ఇంకా 25 శాతం ఉంది) నెల కొన్నాయి.

రైతు మురికిపూడి శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ వ్యాపారులు సిండికేట్‌గా మారి కొనుగోలు చేస్తుండటంతో కూరగాయల అమ్మకాల ధరలు లేక గగ్గోలు పెడు తున్నారు. దొండ, బెండ, దోస, గుమ్మడి మొత్తం కలిపి 5 ఎకరాల్లో సాగు చేశానని అన్నారు. ప్రస్తుతానికి పరిస్థితి దారుణంగా ఉంది. కూరగాయలను కొనడానికి వ్యాపారుల వద్దకు వెళితే కనీసం కూలి రావటం లేదంటున్నారు. ఇక ట్రాన్స్‌పోర్టు ఖర్చులు, కొరకూలీ పెట్టుబడులు లెక్క వేస్తే వ్యవసాయం చేయలేక పోతున్నామన్నారు. ధరలు వచ్చే వరకు ఆగుదామంటే పంటలు ఆగవు, కాయలు మన్నిక ఉండవని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ప్రస్తుతానికి బెండ రేటు కిలో రూ.10లు అదే మార్కెట్లో రూ.40 అమ్ముతున్నారు. దొండలు కూడ అదే పరిస్థితులు. దోశలు, కాకర్ల, పొట్ల కాయలు, ఇట్లా కాకుండా ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తామని చెప్పిన ఇంతవరకూ రైతులకు భరోసా కల్పించ లేదు. కూరగాయల ధరలూ ఒండు మూడు నెలల నుంచి కిలో రూ.10కి నుంచి పోలేదు. ఒకప్పుడు టమోటా, మిర్చి, ఇతర కూరగాయల ధరలు సెంచరీ దాటిన సందర్భాలూ ఉన్నాయి. ప్రస్తుత రూ.10 నుంచి రూ.15 లకు పడిపోయాయి. మరో రైతు మాట్లాడుతూ అన్ని పంటలకు ఒకేసారి ధరలు తగ్గడం ఎప్పుడూ చూడలేదు. ఏదో ఒక పంటకు గిట్టుబాటు ధర ఉండడంతో నష్టం వచ్చేది కాదు. ఒక పంట ధర తగ్గినా ఇంకో పంటకు ధర ఉండటం వల్ల రైతుకు కొంత వరకు ఊరట కలిగేది. ఇప్పుడు ఒకేసారి అన్నిపంటలకు ధరలు తగ్గాయి. వ్యవసాయానికి ప్రోత్సాహం చడానికి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు తగ్గించే విధంగా వ్యవ సాయ శాఖాధి కారులు చూపినలు తగు చర్యలు తీసు కోవాలని ఆయా పురుగు,తెగుళ్ల, దోమ మందులను సబ్సిడీలో ఇవ్వాలంటున్నారు.

జర్నలిస్టుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు

మెరిట్ విద్యార్థులతో ఆవోపా నాయకులు

మెరిట్ స్కాలర్ షిప్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

ఇంటర్ నుంచి పీజీ వరకు చదివే జర్నలిస్ట్ మిత్రుల పిల్లలకు ప్రోత్సాహకంగా శివశక్తి ఫౌండేషన్ తరఫున మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించడం సంతోషంగా ఉందని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. 30ఏళ్ల తన రాజకీయ జీవితంలో ఎంతో ప్రోత్సా హం, సహకారం అందించిన వారిపై గౌరవ సూచకంగానే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వచ్చే 5 ఏళ్ల కూడా ఇలానే ఇంటర్ నుంచి పీజీ వరకు చదివిన జర్నలిస్టుల పిల్లలకు ఉపకార వేతనాలు అందిస్తా మన్నారు. వారంతా బాగా చదువుకుని భవిష్యత్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నదే తన ఆకాంక్షగా పేర్కొన్నారు. ఆదివారం ఈ మేరకు శివశక్తిలీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 35 మంది విద్యార్థులకు రూ.10 వేలు చొప్పున అందజేశారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇంటి స్థలాల విషయంలోనూ అన్యాయం చేసిందని త్వరలో వారికి రెండు సెంట్ల పట్టాలు ఇస్తామని చెప్పారు. జర్నలిస్టుల కాలనీని రాష్ట్రంలోనే ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామన్నారు. జర్నలిస్టుల ఇతర పెండింగ్ సమస్యలు కూడా పరిష్కరిస్తామన్నారు. రూ.210 కోట్లతో వినుకొండ పట్టణానికి శాశ్వత మంచినీటి పథకం తీసుకుని వస్తున్నా మని, దానిద్వారా కొత్త కాలనీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తా మన్నారు. ఇదే సమయంలో ఎన్నెస్పీ గ్రౌండ్ లో ఇండోర్ స్టేడియం, పార్క్, షాదీఖానా, టీటీడీ కల్యాణ మండపం, గుర్రం జాషువా డిజిటల్ లైబ్రరీ, స్విమ్మింగ్ పూల్, హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌తో భవిష్యత్ అవసరాలకు సరిపడిన రీతిలో తీర్చిదిద్దుతాం. అలయాన్ని పర్యాటక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. డీసీ సీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

పదో తరగతి, ఇంటర్ మీడియట్‌లో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు మాచర్ల ఆవోపా ఆధ్వర్యంలో స్కాలర్ షిప్‌లు పంపిణీ కార్యక్రమం ఆదివారం స్థానిక పల్నాడు జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మున్సిపల్ ఛైర్మన్ కూనిశెట్టి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, చదువుతున్న పాఠశాలకు పేరు తేవాలని ఆకాంక్షించారు. ఆర్యవైశ్యులు ప్రస్తుతం అన్నిరంగాల్లో ముందుకు దూసుకుపోతున్నారని అన్నారు. ఆవోపా అధ్యక్షులు, ఉపాధ్యాయులు జెవియస్ ప్రసాద్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సలహాలను అందించేందుకు సిద్ధమని చెప్పారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధి తుమ్మెపల్లి సాంబశివరావు, వాసవి క్లబ్ జోన్ ఛైర్మన్ ఓరుగంటి చెన్నకేశవరావు, ఫాస్ట్ రోటరీ క్లబ్ అధ్యక్షులు మేడం నాగేశ్వరావు, సీనియర్ ఆవోపా నాయకులు రంగా లక్ష్మీనారాయణ, టంగుటూరి ఈశ్వరయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూతనంగా ఏర్పడిన ఎన్ జీ ఓ సభ్యులు

ఏకగ్రీవంగా నూతన ఎన్ జీ ఓ కార్యవర్గ సభ్యులు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు మండలాల ఏపిఎన్‌జీఓ ఎన్నిక ప్రత్తిపాడు మండలం కేంద్రంలోని పశు వైద్య శాలలో ఆదివారం జరిగింది ఈ ఎన్నికల అధికారిగా కె.విజయ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఉద్యోగులు అందరూ ఏకగ్రీవంగా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా కె.శేషగిరిరాజు (ఆరోగ్య విస్తరణ అధికారి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం కాకుటపాడు) అసోసియేట్ అధ్యక్షులుగా కె.సుగుణరావు (ప్రాంతీయ పశు వైద్యశాల ప్రత్తిపాడు) ఉప అధ్యక్షులుగా జీ.వీ లలిత దేవి, ఆర్.విజయ రాణి, పి.శ్రీనివాసరావు, కార్యదర్శిగా జి. పాల్ ప్రసాద్,సంయుక్త కార్యదర్శి గా పి.కోటేశ్వరమ్మ, సి హెచ్. శ్రీనివాసరావు,తోట మహేష్,షేక్.మహ్మద్,కోశాధికారిగా జి.నాగేశ్వరావు నియమితులయ్యారు. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా ఎన్ జీ ఓ అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు,కార్యదర్శి శ్యామ్ సుందర్ శ్రీనివాస్, రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులు నాగుర్ షరీఫ్, జిల్లా సంఘ ఉపాధ్యక్షులు ఎస్ వెంకటరెడ్డి వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు మాజీ అధ్యక్షులు అనిల్ కుమార్,మాజీ కార్యదర్శి మేరీ పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

వాగోలు అంబేద్కరుకు నివాళి

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

దళిత ఉద్యమనేత వాగోలు అంబేద్కరు 30వ వర్థంతి కార్యక్రమం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది దాసరి జ్ఞాన్ రాజ్ అధ్యక్షతన నిర్వహించారు. దళిత మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరబండి ఆంథోని మాట్లాడుతూ దళిత ఉద్యమంలో వాగోలు అంబేద్కర్ చురుకైన పాత్రను పోషించారన్నారు. కార్యక్రమంలో లోక్ జనశక్తి పార్టీ నాయకులు జె విజయ్ కుమార్, కె బి అర్జి ప్రసాద్, జె పాలరాజ్, డి.కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు టి కోటేశ్వరరావు, ఏ. సుధీర్, న్యాయవాది కొండలు, కోట ఆనంద్, జెట్టి శేఖర్, ఎస్.దాస్, యోహాను పాల్గొన్నారు. ముందుగా గుజ్జుల జాషువా 140వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నేడు మున్సిపల్ సాధారణ సమావేశం

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరగనున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి. వేణుబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్ షేక్ మదార్ సాహెబ్ అధ్యక్షతన మున్సిపల్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశం మొదలవుతుందని చెప్పారు. సమావేశానికి కౌన్సిలర్లందరూ హాజరవ్వాలని, అధికారులు అందుబాటులో వుండాలని ప్రకటనలో కోరారు.

క్రైస్తవ సమాధుల తోటకు మరమ్మతులు చేపట్టండి

లేని పక్షంలో సొంత నిధులతో అభివృద్ధి : డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

సమాధుల తోటను పరిశీలిస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణంలోని క్రైస్తవుల సమాధుల తోట లో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా మారి దుర్గంధం వెదజల్లుతోందని మురుగు నిలిచి సిమెంటు రోడ్లు సైతం పాచిపట్టి నడవటానికి వీలు లేకుండా ఉందని వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం గుడ్ మార్నింగ్ నరసరావు పేట కార్యక్రమంలో భాగంగా డాక్టర్ గోపిరెడ్డి పర్యటనలో భాగంగా వైసిపి నాయకులతో కలిసి క్రైస్తవ సమాధుల తోటను సందర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని క్రిస్టియన్ పాలెం సమీపంలో గల క్రైస్తవ సమాధుల తోటలో కూడా పారిశుద్ధం అధ్వానంగా మారిందన్నారు. పక్కనున్న ఖాళీ స్థలం నుండి మురుగు నీరు సమాధుల తోటలోకి రావడంతో దుర్గంధం వెదజల్లు తోందని చెప్పారు. రాత్రిపూట మందు బాబులు ఖాళీ మందు సీసాలు అక్కడే పడేస్తూ సమాధుల తోటను పేకాటకు నిలయంగా మార్చారన్నారు.వైసిపి హయాంలో సమాధుల తోటలో సెంట్రల్ లైటింగ్, మంచినీటి కుళాయిలు, బోర్లు ఏర్పాటు చేశామన్నారు. గతంలో సమాధుల తోటలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండేందుకు ఒక పోలీసు అధికారిచే రోజు రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. సమాధుల తోటలోని పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పాడైపోయిన సెంట్రల్ లైటింగ్ తక్షణమే బాగు చేయించాలని డిమాండ్ చేశారు. త్వరితగతిన మరమ్మతులు చేపట్టకపోతే ఆయా వర్గాల ప్రజలతో కలిసి సొంత నిధులతో సమాధుల తోటను శుభ్రం చేస్తామన్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు షేక్.ఖరీముల్లా, నాయకులు పాల్గొన్నారు.

పాలవాగుకు అడ్డుకట్ట

పాలవాగుకు అడ్డుకట్ట వేసిన దృశ్యం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం రాయపూడి వద్ద కృష్ణా కరకట్ట వద్ద పాలవాగుకు సంబంధించిన కాలువకు అడ్డుగా ఇరిగేషన్ అధికారులు ఇసుక బస్తాలను వేయించారు. కృష్ణానదికి ఎగువ నుంచి నీరు పెద్ద ఎత్తున వస్తున్నందున నీరు గ్రామాల్లోకి రాకుండా ఇసుక బస్తాలను అడ్డుగా ఉంచామని చెబుతున్నారు. పాలవాగు నీరు కఅష్ణా నదిలోకి వెళ్లకుండా ఇసుక బస్తాలు అడ్డుగా ఉంచితే మరి గ్రామాల పరిస్థితి ఏమిటి.. నీరు రోడ్లు, ఇళ్లలోకి ప్రవేశిస్తాయి గదా.. అని అడిగితే.. ఇసుక బస్తాల ఏర్పాటు తాత్కాలికమేనని చెబుతున్నారు. ఇటీవల కురిచిన భారీ వర్షాలకు పాలవాగు పొంగి రాజధాని అమరావతిలోని పలు గ్రామాల్లో నీరు పెద్దఎత్తున నిలిచింది. షాపూర్ పల్లోంజి నిర్మాణ సంస్థ చేపట్టిన 1,2 ఐకానిక్ టవర్ల పునాదులలోకి సైతం పాలవాగు నీరు చేరింది. తుళ్లూరు, దొండపాడు, బోరుపాలెం, అబ్బురాజుపాలెం, పెదపరిమి తదితర గ్రామాల నుంచి నీరు పాలవాగులో చేరి రాయపూడి మీదుగా కృష్ణానదిలో చేరుతుంది. రాయపూడి లోని కృష్ణా కరకట్ట కిందుగా పైపులు వేసి గేట్లు ఏర్పాటు చేశారు. నీటి ఉధృతి పెరిగితే గేట్లు ఎత్తి నీటిని నదిలోకి పంపుతారు.అయితే పాలకులు, అధికారుల నిర్లక్ష్యం కారణంగా పాలవాగు అభివఅద్ధి కాకపోవడం, సూయిస్ గేట్లు పాడై పోవడంతో వరద నీరు నదిలోకి పోకుండా వెనుకకు ప్రవహిస్తూ గ్రామాల్లోని రోడ్లు, ఇళ్లల్లోకి చేరుతోంది. దీంతో గ్రామాలు ముంపుకు గురికాకుండా పాలవాగు అభివృద్ధి, గేట్లు మరమ్మతులు చేసి నీటిని కృష్ణా నదిలోకి పంపాలని ప్రజలు ఎన్నో ఏళ్లుగా కోరుతున్నారు.ఇదిలా ఉంటే కఅష్ణానదికి ఎగువ నుంచి సుమారు 6లక్షల క్యూసెక్కుల నీరు వచ్చి చేరిందని, ఈ నేపథ్యంలో కృష్ణానది నీరు గ్రామాల్లోకి రాకుండా తీసుకుంటున్న చర్యల్లో భాగమని చెబుతూ ఇరిగేషన్ అధికారులు ఆదివారం దగ్గరుండి మరీ కరకట్ట ఎడమ వైపున ఉన్న కాలువ గేట్ల వద్ద ఇసుక బస్తాలను అడ్డుగా వేయించారు. గేట్లకు దగ్గరలో ఉన్న వంతెన కింద నీటిలో ఉన్న తూముల్లో సైతం ఇసుక బస్తాలను అడ్డుగా ఉంచారు. అధికారుల చర్యలపై స్థానికులు మండిపడుతున్నారు. పాలవాగు అభివృద్ధితో పాటు గేట్లు మరమ్మతులు చేసి నీరు ముందుకు ప్రవహిస్తూ నదిలోకి చేరేలా చర్యలు తీసుకోమని వేడుకుంటున్నామని, అధికారులు మాత్రం తాత్కాలికం అంటూ ఇసుక బస్తాలు అడ్డుగా వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ అధికారుల చర్య వల్ల పాలవాగు ఉధృతి పెరిగి తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని అంటున్నారు.

ఇసుక బస్తాల ఏర్పాటు 'తాత్కాలికం'..

పాలవాగు కాలువకు అడ్డుగా ఇసుక బస్తాల ఏర్పాటు తాత్కాలికమని ఇరిగేషన్ ఎస్ ఈ మోహనరావు చెప్పారు.కఅష్ణా నదికి ప్రస్తుతం 6 లక్షల క్యూసెక్కుల వరకు నీరు వస్తోందని,అది మరింత పెరిగే అవకాశం ఉన్న దఅష్ట్యా నీరు గ్రామాల్లోకి రాకుండా అడ్డుకునే చర్యల్లో భాగంగా ఇసుక బస్తాలను అడ్డుగా వేస్తున్నామని ఆయన 'ప్రజాశక్తి'తో చెప్పారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

13 గంటల పని దినాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీసుకు వచ్చిన 13 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని సిఐటియు మంగళగిరి పట్టణ కార్యదర్శి ఎం.బాలాజీ డిమాండ్ చేశారు. మంగళగిరి ఎయిమ్స్ వర్కర్స్ యూనియన్ సిఐటియు విస్తృత సమావేశం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను ఆరంభిస్తున్నా యని వీటిని కార్మిక రంగం సంఘటితంగా ఉండి వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.బుజ్జిబాబు మాట్లాడుతూ ఎయిమ్స్‌లో కార్మికులను తీసివేసిన సమయంలో సిఐటియు అండతో పోరాటం చేసి మరలా కార్మికులను పనిలో పెట్టించుకునే విధంగా చేయడం జరిగిందని అన్నారు. ఇంకా కొంతమందిని పనిలోకి తీసుకోవాల్సి ఉందని అన్నారు. వారిని వెంటనే పనిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో యూనియన్ నాయకులు జి.శ్రీనివాసరావు, కరుణ శ్రీ, కె.రాజమోహన్, ఏ రవికుమార్, బి.విజయ సాగర్, జి.సుధాకర్, ఓ.వెంకటేశ్వరరావు, కె.బ్రహ్మయ్య, ఆర్.నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటనలకే పరిమితమైన చేనేత టెక్స్ టైల్ పార్కు

ప్రజాశక్తి - మంగళగిరి

చేనేత టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు కేవలం ప్రకటనలకే పరిమితమైందని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప జిల్లా మైలవరంలో హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ పార్కును రెండు నెలల్లో ప్రారంభిస్తామని ఇటీవల చేనేత జౌళి శాఖామంత్రి సవిత చేసిన ప్రకటన చేనేత కార్మికులకు ఆశలు కలిగించింది. అయితే వాస్తవ పరిస్థితులు మంత్రి మాటలకు విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు. ఈనెల 11వ తేదీ నుండి ప్రారంభమైన చేనేత అధ్యయన యాత్రలో భాగంగా సంఘం నాయకులు మైలవరంలోని టెక్స్‌టైల్ పార్కును పరిశీలించారు. అక్కడ 50 ఎకరాల్లో 93 యూనిట్లు స్థాపించాలనే ఉద్దేశంతో 15 సంవత్సరాల క్రితం ఒక్కొక్కరికీ 25 సెంట్లు కేటాయించారు. కనీసం 10 కోట్ల రూపాయలు ప్రభుత్వం విడుదల చేస్తే ఆరు నెలల్లో యూనిట్లు ప్రారంభం అయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. వెంకటగిరి సమీపంలోని బంగారుపేటలో పదేళ్ల క్రితం కేటాయించిన 60 ఎకరాలు భూమిని స్థానిక నేతలు ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ, ప్రభుత్వం వెంటనే ఆ భూమిని స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గజవల్లి వెంకటకృష్ణ, అధ్యక్షులు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు బత్తుల గిరి, దొడ్డి ఈశ్వరరావు, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గంజి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పి.నాగేశ్వరావు

ప్రజలకు సేవలను చేరువ చేయడానికే 'డయల్ 100/112'

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ప్రజలకు అత్యవసర సేవలను మరింత చేరువ చేసే లక్ష్యంతో ఫిరంగిపురం పోలీసులు 'డయల్ 100/112' కాల్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు సిఐ కె.శివరామకృష్ణ, ఎస్ఐ సురేష్ తెలిపారు. ఆదివారం వేములూరిపాడులో 'డయల్ 100/112'పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. సిఐ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అత్యవసర సమయాల్లో భయపడకుండా ధైర్యంగా ఉండాలన్నారు. ఎలాంటి ఆపద వచ్చినా, ఏ సమయంలోనైనా వెంటనే 100 లేదా 112కు డయల్ చేయాలని తెలిపారు. ఈ నంబర్లు కేవలం పోలీసు సేవలకు మాత్రమే కాకుండా అగ్నిప్రమాదాలు, ఆరోగ్య అత్యవసరాలకు అనుసంధానిం చబడి ఉన్నాయి. ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ ప్రజలకు మొబైల్ ఫోన్లలో 112 యాప్ వినియోగం అలాగే అపరిచితుల నుంచి లేదా ఆన్‌లైన్‌లో వచ్చే మోసపూరిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐ కె.శివరామకృష్ణ

ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలి

ప్రజాశక్తి - పెదకాకాని

ప్రభుత్వం ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.పద్మ డిమాండ్ చేశారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆదివారం మహిళా సంఘం గ్రామ మహాసభ నిర్వహించారు. సభకు జెట్టి రాజ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.పద్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పనిగంటలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో మహిళలు కుటుంబ, సామాజిక, రాజకీయ అంశాలకు సమయం కేటాయించు కోవటం మరింత తగ్గిపోతుందని, ఒత్తిడికి మహిళలు గురవుతారని, వెంటనే ఈ నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలు నిండిన ఆడపిల్లలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని ప్రభుత్వం చేసిన వాగ్దానం వెంటనే అమలు చేయాలని కోరారు. సులభతరంగా బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకి మహిళలకు రుణాలు అందించి తద్వారా మైక్రో ఫైనాన్స్ అప్పుల వడ్డీ భారాలు లేకుండా చూడాలని కోరారు. స్థానికంగా పారిశుధ్య పనులు సక్రమంగా లేనందున, కలుషితమైన మంచినీళ్ళు వలన అనారోగ్యానికి గురవుతున్నారని, తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. మంగళగిరిలో అక్టోబర్ 8వ తేదీన జరిగే జిల్లా మహాసభలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతనం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా కె. రమ్య, జెట్టి రాజ్యలక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సభలో కె.రమ్య, కుమారి, రోజా రజినీ, మరింబి, భవాని, శివమ్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె.పద్మ

క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - మంగళగిరి

అన్యాయానికి గురవుతున్న వైసీపీ కార్యకర్తల కోసం వైసీపీ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఆధ్వర్యంలో పోస్టర్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ కార్యకర్తలపై జరుగుతున్న దాడులను పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గుర్తించి వారికి మనోధైర్యం ఇవ్వటానికి ఈ డిజిటల్ బుక్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్తకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలకు జరిగే దాడులను అక్రమ అరెస్టులను రెడ్ బుక్ రాజ్యాంగంతో నడిపిస్తున్న విధానాన్ని ఖండిస్తూ మనం రెడ్ బుక్ కాదు డిజిటల్ బుక్ ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్రముక్కు వేణుగోపాల్ స్వామిరెడ్డి, నాలి వెంకటకృష్ణ, తాడిబోయిన శివగోపయ్య, అమరా నాగయ్య, పచ్చల రత్నకుమారి, ఫిలోమినీ, డేవిడ్ రాజు, ఊట్ల పాల శ్రీనివాసరావు, ఈపూరి ఆదాం, సుబ్బారావు (సుబ్బు), దర్శి రమేష్, శ్రీనివాస్ రాజు, మల్లేశ్వరరావు, జి.నాగిరెడ్డి, గంగాధర్ రావు, సురేంద్ర తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కళ్లజోళ్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక రామనాథం చిన్నకోటయ్య శివపార్వతమ్మ వీద్ధుల సేవాశ్రమంలో ఆదివారం ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆశ్రమ అధ్యక్షులు రామనాథం వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కర్యాక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థాన వ్యవస్థాపకులు, అర్చక పురోహితులు రామనాథం బాలకృష్ణను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షులు ఆర్.వెంకటేశ్వరావు, పుర ప్రముఖులు అంగా ఉపేంద్ర వర్మ, పడవల మహేష్, ఆకురాతి శంకరరావు, రామనాథం పూర్ణచంద్రరావు, రంగనాయకి, కొసనం కోట నాగశ్యామలరావు, రామనాథం కోటిలింగం, ఉద్దంటి మురహరిరావు, రామనాథం శివకుమార్ పాల్గొన్నారు.

రెవెన్యూ శాఖ ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని దళిత వాడకు చెందిన పులివర్తి చిట్టిబాబు (51) ఆదివారం మృతి చెందారు. ఆయన స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నారు. ఆయన కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్థానిక తహశీల్దార్ ఐ.సునీత మరియు రెవెన్యూ శాఖ సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

చిట్టిబాలు (ఫైల్)

నిరసన తెలుపుతున్న కార్మికులు

జొమాటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - గుంటూరు

జొమాటో కార్మికులు సమస్యల పరిష్కారానికి చేపట్టిన సమ్మె రెండో రోజూ కొనసాగింది. సమ్మెలో గుంటూరు నగరంలో పని చేస్తున్న జొమాటో కార్మికులు అందరూ పాల్గొన్నారని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి ఈ.క్రాంతి రణదేవ్ మాట్లాడుతూ జొమాటో కార్మికులు కొత్త డిమాండ్స్ అడగట్లేదని, సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. హామీలు అమలు చేయకపోగా, కార్మికులకు ఇస్తున్న సౌకర్యాలను కూడా తగ్గించి మోసంగించారని విమర్శించారు. కార్మికులందరికీ ఒకే రకమైన పేఔట్ చెల్లించాలని, ఆర్డర్ శ్లాబులు 3 కొనసాగించాలని కోరారు. యూనియన్ గౌరవ ధ్యక్షులు బి.ముత్యాలరావు మాట్లాడుతూ జొమాటో యాజమాన్యం తరపున ప్రతినిధులు సమస్యలు పరిష్కరించే దిశగా ఆలోచించకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే విశాఖపట్నంలో గిగ్ వర్కర్స్ ప్రతి శని, ఆదివారాలలో సమ్మె చేస్తున్నారని, సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాపితంగా నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. గిగ్ వర్కర్స్ ఉపాధి భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, వెంకట్, వాల్మీకి, బి..నాగేశ్వరరావు, దుర్గారావు, రామారావు, షేక్ అబ్దుల్లా, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

అనిల్ కుమార్‌కు జాషువా సాహితీ పురస్కారం

ప్రజాశక్తి - గుంటూరు

విశ్వనరుడు జాషువా సేవ సాహితీ సమాఖ్య, సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో దారివేముల అనిల్ కుమార్‌కు పురస్కారం అందజేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన సభలో సంస్థ అధ్యక్షులు ముట్లూరి వెంకయ్య మాట్లాడుతూ వార్డు వెల్ఫేర్ సెక్రటరీగా పనిచేస్తున్న దారివేముల అనిల్ కుమార్ నాలుగు సంవత్సరాలుగా జాషువాకు సంబంధించిన ప్రదేశాలను దర్శించి, ఆయనతో పరిచయం ఉన్న వ్యక్తుల వద్దనుండి సమాచారాన్ని ప్రత్యక్షంగా సేకరించి విశ్వకవి సామ్రాట్ పేరుతో పుస్తకాన్ని రచించారని తెలిపారు. కొమ్మువరపు విల్సన్ రావు, తన్నీరు మహతి బాలాజీ, ధాత్రి కుమారి, ఇనకొల్లు మస్తానయ్య జాషువా సాహితి పురస్కారాన్ని పొందారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రాసంశెట్టి నరసింహారావు, కొర్రపాటి రామారావు, భూసురపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆచార్య సుప్రసన్నచార్యకు సంస్కృతి సంస్థ పురస్కారం

ప్రజాశక్తి - గుంటూరు

ఉత్తమ అధ్యాపకులు, కవి ఆచార్య కోవెల సుప్రసన్నచార్యకు ఆయన స్వగృహంలో సంగీత, సాహిత్య, నాటక సంస్థ సంస్కృతి వ్యవస్థాపకులు సర్రాజు బాలచందర్ తరపున కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ జాతీయ పురస్కారం, లక్ష రూపాయల నగదు ఆదివారం అందచేశారు. సుప్రసన్నచార్యకు దశ్శాలువ, ఘన కర్పూరమాల, విలువైన జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా ప్రసిద్ధ సాహిత్య వేత్త డాక్టర్ ఏల్చూరి మురళీధరరావు డాక్టర్ లక్ష్మణ చక్రవర్తి ఆచార్య సుప్రసన్నచార్య సాహిత్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో విశ్వనాథ సాహిత్య అకాడమీ సభ్యులు ఎ.రాఘవన్, మారెళ్ళ వెంకయ్య, కస్తూరి మురళీకృష్ణ, ఆంధ్రభారతి శేష తల్ప సాయి, తెలుగు అకాడమీ పూర్వ సంచాలకులు యాదగిరి, వివిఐటి పబ్లికేషన్స్ డివిజన్ సమన్వయకర్త మొదుగుల రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో నీటిని బయటకు పంపండి

ఎక్కువ రోజులు నిల్వ లేకుండా చూడాలి - అధిక ఎరువుల వినియోగం తగ్గించండి

ప్రజాశక్తి ప్రతినిధితో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు

కృష్ణా నదికి వరద వస్తున్నందువల్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపేందుకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి అయితా నాగేశ్వరరావు సూచించారు. వరి పైరు పిలకల దశలో ఉందని ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూడాలని కోరారు. ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలు తెలియజేశారు.

వరద ఇబ్బందులు వచ్చే ప్రాంతాలు?

అధిక వర్షాల వల్ల ఇప్పటికే దుగ్గిరాల, కొల్లిపర, పెదకాకాని, చేబ్రోలు మండలాల్లో వరిపైరుకు ఇబ్బంది ఏర్పడింది. రెండో విడత వేసిన పైరు బాగానే ఉంది. అయితే కొల్లిపర, దుగ్గిరాల, మంగళగిరి తదితర మండలాల్లో కొన్ని గ్రామాలకు కృష్ణా పరివాహక ప్రాంతాల్లో వరద ముంపు ఏర్పడింది. ప్రధానంగా కొల్లిపర, దుగ్గిరాల మండలాలలో వరి పైరు ఎదుగుదల దశ నుంచి పిలక దశకు చేరింది. ఈదశలో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉంటే పైరు దెబ్బతినవచ్చు.గట్లు తొలగించి నీటిని బయటకు పంపుకోవాలి. రెండు మూడు రోజులు నిల్వ ఉన్నా ఇబ్బంది అంతగా ఉండదు. రైతులు తక్షణం పొలాల్లో నీటిని ఎక్కువ రోజులు ఉండగా బయటకు పంపేందుకు నీటి పారుదల శాఖ అధికారులతో సంప్రదించి ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలి. జిల్లాలో ఈ ఏడాది వరి 1.60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 1.38 లక్షల ఎకరాల్లో సాగు చేశారు.

జిల్లాలో పత్తిపంట పరిస్థితి ఏమిటి?

పత్తి పంటకు ప్రస్తుతం ఇబ్బంది లేదు.వరద తాకిడికి గురయ్యే ప్రాంతాల్లో పత్తి సాగు లేదు. అయితే అధిక వర్షాలు కురిసి పొలంలో నీరు నిలిస్తే పత్తి పైరుకు ఇబ్బంది రావచ్చు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో 67 వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనాలు ఉండగా 55 వేల ఎకరాల్లో పత్తి సాగు జరిగింది.

మిర్చి సాగు ఎలా ఉంది?

ఈ ఏడాది జిల్లాలో మిర్చి సాగు ఆలస్యంగా ప్రారంభం అయింది. ఇప్పటి వరకు కేవలం వెయ్యి ఎకరాల్లోనే వేశారు. 40 వేల ఎకరాల్లో మిర్చి సాగు జరుగుతుందని అంచనా ఉండగా ఈ ఏడాది విస్తీర్ణం తగ్గే సూచనలు కన్పిస్తున్నాయి. అంతేగాక సాగులో కూడా జాప్యం జరుగుతోంది. గత సీజన్‌లో వచ్చిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రైతులు కొంత ఆచితూచి అడుగువేస్తున్నారు. అయితే మిర్చి సాగుకు ఇంకా సమయం ఉంది. రైతులు అధిక దిగుబడుల కోసం మితిమీరిన ఎరువులు, పురుగు మందులు వినియోగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఎరువుల వినియోగం తగ్గించాలి?

ఎరువుల వినియోగం తగ్గించాలి. మితిమీరి ఎరువుల వాడకం వలన పెట్టుబడులు పెరగడంతో అనేక అనర్థాలు ఏర్పడుతున్నాయి. నేల సారం కోల్పోవడంతో పాటు ఉత్పత్తులు విషతుల్యమవుతాయి. పచ్చిరొట్ట సేంద్రియ ఎరువుల వినియోగం వలన పెట్టుబడులు తగ్గడంతో పాటు నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు సాధించవచ్చు. జిల్లాలో ఇప్పటికే అవసరానికి మించి ఎరువుల సరఫరా జరిగింది. జిల్లాలో యూరియా కొరత లేదు. తాజాగా 2600 టన్నుల యూరియా నిల్వలు జిల్లాకు వచ్చాయి. ఎటువంటి ఇబ్బంది లేదు. అవసరం లేకుండా ఎరువులు వినియోగించవద్దు.

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

కార్మికులకు పని గంటల పెంపు దుర్మార్గం : లక్ష్మణరావు

ప్రజాశక్తి - తుళ్లూరు

మాట్లాడుతున్న లక్ష్మణరావు

కార్మికుల పనిగంటలను 13 గంటలకు పెంచడం దుర్మార్గమని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మికుల పని గంటలు పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని, దానిని ఐక్య పోరాటాల ద్వారా తిప్పికొట్టాలన్నారు. 8 గంటల పనిని 13 గంటలకు పెంచటం కార్మికులకు ద్రోహం చేయటమేనని, పోరాటాల ద్వారా సాధించుకున్న ఎనిమిది గంటల పనికి తూట్లు పొడవడమేనని విమర్శించారు. చిరు ఉద్యోగులుగా ఉన్న పారిశుద్ధ్య కార్మికులు, అసెంబ్లీ, హైకోర్టు, అంగన్వాడి,ఆశా, మధ్యాహ్న భోజనం పథకం తదితర రంగాల్లో కార్మికులకు కనీసవేతనాలు అమలు చేయడం లేదన్నారు. కూటమి నేతలు సంక్షేమ పథకాల గురించి గొప్పగా ప్రచారం చేసుకుంటున్నారని, కార్మికులకు ఇచ్చిన హామీలను మాత్రం అమలుచేయడం లేదన్నారు. కార్మికులందరికీ సంక్షేమ పథకాల అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు నికరమైన పోరాటం చేస్తోందని, కార్మికవర్గాన్ని సమీకరించి భవిష్యత్తులో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడుతామని చెప్పారు. ఎన్నికల హామీ ప్రకారం విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని ప్రైవేటీకరించకుండా ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాజధాని కార్యదర్శి ఎం.భాగ్యరాజు మాట్లాడుతూ అసెంబ్లీ, హైకోర్టులో విధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం వేతనాలు పెంచలేదని అన్నారు. సమావేశంలో రామకృష్ణ, శాంత కుమారి, శ్రీలత, బుజ్జిబాబు, విజయ్ కుమార్, దుర్గా, సునీత తదితరులు పాల్గొన్నారు

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకురాలు

ఐద్వా మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మహాసభలను జయప్రదం చేయాలని ఐద్వా గుంటూరు జిల్లా కార్యదర్శి అరుణ కోరారు. ఆదివారం ఆత్మకూరులో నిమ్మగడ్డ రామ్మోహనరావు విజ్ఞాన కేంద్రంలో బేతి శిరీష అధ్యక్షతన విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి, హక్కుల సాధనకు, సమానత్వానికి జిల్లా వ్యాప్తంగా కృషి చేస్తున్న ఐద్వా రాష్ట్రంలో మూడు లక్షలు, గుంటూరు జిల్లాలో పదివేల సభ్యత్వం కలిగి ఉందన్నారు. సమాజంలో మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు హింసలను అరికట్టాలని డిమాండ్ చేశారు. 25 ఏళ్లుగా చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని అడుగుతున్నప్పటికీ అమలకు నోచుకోవటం లేదన్నారు. 8న జరిగే మహాసభల్లో మహిళలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గ్రామ ఐద్వా కార్యదర్శి మునగాల సంధ్య, తమ్మిశెట్టి లక్ష్మి, సోముల హేమలత, కటివరపు లక్ష్మి, కందుల శివమ్మయ్య.అమల కుమారి, చింతా పూర్ణిమ, ప్రజాసంఘాల నాయకులు వుద్దంటి దుర్గారావు, గడ్డం అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జీవిత మార్పునకు చదువు సాధనం : బాలలత

ప్రజాశక్తి - గుంటూరు

బాలలతను సన్మానిస్తున్న మానవత ప్రతినిధులు

చదువు జీవిత మార్పునకు సాధనమని, ఎన్ని కష్టాలు ఉన్నా ప్రతి ఒక్కరూ చదువుకోవాలని ప్రముఖ పోటీ పరీక్షల మోటివేషనల్ స్పీకర్ మల్లవరపు బాలలత అన్నారు. ఆదివారం స్థానిక ఏసీ కాలేజీలో మానవత సంస్థ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలపై నిర్వహించిన అవగాహన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలలత మాట్లాడుతూ తాను పోలియో వలన అంగవైకల్యంతో రెండు కాళ్ళు కోల్పోయినా ఇంటి వద్దనే విద్యను కొనసాగించానని, పట్టుదలతో క్రమశిక్షణతో చదివి రెండుసార్లు సివిల్స్ పరీక్షల్లో ర్యాంకులు సాధించానని చెప్పారు. ఐఎఎస్ కృష్ణతేజ తన వద్ద శిక్షణ పొందారని, ప్రతిరోజు ఉదయం నాలుగున్నర గంటలకు వచ్చి పరీక్ష రాసేవారని, అలా సంవత్సరం పాటు నిరంతరం పరీక్షలు రాస్తూ సివిల్స్ పరీక్షల్లో 66వ ర్యాంకు సాధించి, నేడు అత్యున్నత అధికారిగా మంచి పేరుతో పనిచేస్తున్నారని తెలిపారు. వందశాతం దృష్టిపెడితే రెండు వందల శాతం ఫలితాలు వస్తాయని, ఏ పనిని వాయిదా వేసే అలవాటు మానుకోవాలన్నారు. ప్రతిరోజు కనీసం 15 గంటలు చదవాలని, రోజూ దినపత్రికలు చదవాలని, స్మార్ట్ వర్క్ చేయాలని వివరించారు. లక్ష్యసాధన కోసం ప్రణాళిక బద్ధంగా అధ్యయనం చేయాలన్నారు. జీవితంలో విజయాలు సాధించిన వారిని రోల్‌మోడల్‌గా తీసుకొని వారి పంథాలో నడవాలన్నారు. వివిధ అంశాలపై వ్యాసాలు రాయాలని, పాత పరీక్షా పత్రాలను అధ్యయనం చేయాలని, నిరంతరం ప్రాక్టీస్ చేయాలని చెప్పారు. ఎన్‌సిఈఆర్‌టి పుస్తకాలను అవగాహనతో చదవాలన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ అంగవైకల్యాన్ని అధిగమించి, ఆత్మ విశ్వాసంతో కృషిచేసి మల్లవరపు బాలలత అనేక విజయాలు సాధించి, నేడు పోటీ పరీక్షల మోటివేషనల్ స్పీకర్‌గా కొనసాగు తున్నారని అన్నారు. అనంతరం మానవతా సంస్థ బృందం బాలలతను సత్కరించారు. కార్యక్రమంలో మానవత కార్యదర్శి కె.సతీష్, చావా శివాజీ, చావా లక్ష్మి సామ్రాజ్యం, ఉప్పాల సాంబశివరావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.